18వ
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా
ఆదివారం,16 మార్చి 2025


### పునరావాస కాలనీలకు

# తరలింపుకు చర్యలు చేపట్టండి

### జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్



**చింతూరు మేజర్‌న్యూస్:** పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులను పునరావాస కాలనీలకు తరలించడానికి సత్వర చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎ.ఎస్. దినేష్ కుమార్ ఆదేశించారు. శనివారం ఆయన కార్యాలయం నుండి పోలవరం ప్రాజెక్టు పరిపాలనాధికారి, చింతూరు ఐటిడి ఏపిఓ, రహదారులు భవనాలు, పంచాయితీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులతో వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పునరావాస కాలనీల్లో తాగునీరు, విద్యుత్తు, రహదారులు వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. భూములు కోల్పోయిన రైతులకు సకాలంలో పరిహారం, భూములకు ప్రత్యామ్నాయ భూములు అందించడానికి తగిన

- తరువాయి 2లో..

### స్వచ్ఛ నిడదవోలు దిశగా

# అడుగులు

**- స్వచ్ఛ ఉద్యమంలో భాగస్వామ్యులైతే సత్వర ఫలితాలు**
**- స్వర్ణాంధ్ర సాధనకు స్వచ్ఛ ఆంధ్రా బాటలు వేస్తుందన్న మంత్రి దుర్గేష్**



**నిడదవోలు, మేజర్ న్యూస్ :** ప్రతి గ్రామం స్వచ్ఛతతో ఫరిఢవిల్లాలని,స్వర్ణాంధ్ర సాధనకు స్వచ్ఛ ఆంధ్రా బాసటగా నిలవాలని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక స్వచ్ఛ ఆంధ్రా కార్యక్రమంపై ప్రత్యేక దృష్టిసారించిందన్నారు. శనివారం నిడదవోలు పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన స్వచ్ఛ ఆంధ్రా-స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో మంత్రి కందుల దుర్గేష్ స్వయంగా పాల్గొని చీపురుచేతపట్టి పరిసరాలను పరిశుభ్రం చేశారు. అనంతరం పట్టణంలోని సంత మార్కెట్‌వరకు మంత్రి దుర్గేష్ ర్యాలీగా వెళ్లారు. పారిశుధ్య కార్మికులతో ప్రత్యేకించి మాట్లాడారు. వారి కష్టాన్ని కొనియాడారు. ఈ సందర్భంగా స్వచ్ఛ నిడదవోలుకు అడుగులు వేద్దామని నినదించారు.

అనంతరం మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ నెలలో ప్రతీ మూడో శనివారంస్వచ్ఛాంధ్ర-స్వచ్ఛత దినోత్సవంగా చేపట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇచ్చిన పిలుపు మేరకుస్వర్ణాంధ్ర 2047లక్ష్య సాధనలో భాగంగా స్వచ్ఛాంధ్ర దివస్ నిర్వహిస్తున్నామన్నారు. పరిశుభ్రతను ప్రధానంగా దృష్టిలో ఉంచుకొని పరిసరాలను బాగుచేసుకోవాలన్న ఉద్దేశంతో, సమాజం మొత్తం ప్లాస్టిక్‌రహితంగా కావాలన్న లక్ష్యంతో చేపట్టిన కార్యక్రమం

- తరువాయి 2లో..

### చిత్తశుద్ధితో

# స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర

**జిల్లాలో స్వర్ణాంధ్ర -స్వచ్ఛఆంధ్ర కార్యక్రమం- పాల్గొన్న జిల్లా ఇన్చార్జి అధికారి జి.వీరపాండ్యన్, జిల్లా కలెక్టర్ షణ్మోహన్, ఇతర అధికార యంత్రాంగం**



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెల మూడో శనివారం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వర్ణాంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం కాకినాడ జిల్లా కలెక్టర్ కార్యాలయం నుంచి కొండయ్య పాలెం శారదా దేవి గుడి సెంట్రల్ వరకు నిర్వహించిన సైకిల్ ర్యాలీని ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ..జిల్లా ఇన్చార్జి అధికారి జి.వీర పాండ్యన్, జిల్లా కలెక్టర్ షణ్మోహన్ లతో కలిసి జండా ఊపి ప్రారంభించారు. ఈ సైకిల్ ర్యాలీలో జిల్లా ఇన్చార్జి అధికారి,జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, ట్రైనీ కలెక్టర్ హెచ్ఎస్.భావన తదితరులు ఉత్సాహంగా పాల్గొని సైకిల్ తొక్కారు.

ఈ సందర్భంగా జిల్లాఇన్చార్జి అధికారి జి.వీర పాండ్యన్ మాట్లాడుతూ స్వచ్ఛ భారత్ దిశగా దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, మన రాష్ట్రంలో నారా చంద్రబాబు నాయుడు స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర దిశగా చిత్తశుద్ధితో కృషి చేస్తున్నారు. విద్యార్థి దశ నుంచే విద్యార్థులు పరిశుభ్రతనుఅలవాటుగా చేసుకోవాలన్నారు. ఈరోజుమంచి కార్యక్రమంలో మనం అందరం కూడా భాగస్వామ్యం కావడం చాలా సంతోషంగా ఉందన్నారు. దేశవ్యాప్తంగా స్వచ్ఛభారత్ కోసం దేశ ప్రధాని పిలుపునిచ్చారు. మన రాష్ట్రంలో స్వర్ణాంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర అనే పిలుపుతో రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రారంభించిన ఈ వినూత్నమైన కార్యక్రమం అన్ని ప్రాంతాల్లోనూ ప్రతిమాసం మూడవ శనివారం ఘనంగా జరుపుకుంటున్నాం అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలని ఆయన అన్నారు. పెద్దఎత్తున

- తరువాయి 2లో..



# ప్లాస్టిక్ నిషేధం మీద

# అవగాహన తప్పనిసరి

### -ఎమ్మెల్యే రాజప్ప

**సామర్లకోట,మేజర్‌న్యూస్ :** నియోజకవర్గంలోకృషితో ప్లాస్టిక్ వినియోగ నివారణ సాధ్యమవుతుందని,దానికి ప్రజలు అధికారులు నడుం బిగించాలని పెద్దాపురంఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "స్వర్ణ ఆంధ్ర.. స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమాన్ని ఎమ్మెల్యే చినరాజప్ప శనివారం ఘనంగా ప్రారంభించారు. సామర్లకోట, పట్టణాల పరిధిలో ఉన్న సామర్లకోట నెంబర్ టు మార్కెట్ వద్ద మున్సిపల్ కమిషనర్

- తరువాయి 2లో..

# అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలు అందించడమే ప్రభుత్వ ధ్యేయం





**- ఎమ్మెల్యే సత్యానందరావు**
**- ప్రజాదర్బార్‌లో వినతులు స్వీకరించిన ఎమ్మెల్యే**

**రావులపాలెం,మేజర్‌న్యూస్ :** అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడమే తెలుగుదేశం, జనసేన,భాజపాకూటమి ప్రభుత్వ ధ్యేయమని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. రావులపాలెం క్యాంపు కార్యాలయం వద్ద శనివారం నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజల వద్ద నుండి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 22 వినతులు వచ్చాయని వాటిని పరిష్కార దిశగా చర్యలు తీసుకుంటామని చెప్పారు. అలాగే ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు

- తరువాయి 2లో..



# పారిశుధ్య కార్మికులకు

# అరుదైన గౌరవం..

### - ఎమ్మెల్సీ నాగబాబు చేతుల మీదుగా 10 వేలు చొప్పున బహుకరణ

**యు.కొత్తపల్లి,మేజర్‌న్యూస్ :** రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ఎమ్మెల్సీ కొణిదల నాగబాబు చేతుల మీదుగా పిఠాపురం నియోజకవర్గ పలు గ్రామాలో పారిశుధ్య కార్మికులకు మరియు కొత్తపల్లి మండలం వాకతిప్ప మరియు కొమరగిరి పంచాయతీ రెండు గ్రామాలకు ఒక్కొక్క గ్రామానికి పదివేల రూపాయలు చొప్పున పారిశుధ్య కార్మికులకు ఎమ్మెల్సీ అందజేశారు.

# మార్చి 16న ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ల టెస్ట్ స్క్రీనింగ్ టెస్ట్

- స్క్రీనింగ్ టెస్ట్‌కు హాజరు కానున్న 696 మంది అభ్యర్థులు
- పరీక్షా కేంద్రంలోకి ఎటువంటి ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్ అనుమతి లేదు
-నియమాలను ఉల్లంఘించిన కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది
- జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** మార్చి 16 వ తేదీన ఎపిపి ఎస్సీ ద్వారా ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ల స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు . పరీక్షల నిర్వహణ కోసం ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. రాజమహేంద్రవరం రాజీవ్ గాంధీ గ్రూప్ ఆఫ్ ఎడ్యుకేషనల్ ఇన్సిటిట్యూట్స్ నందు నిర్వహిస్తున్న పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు తప్పనిసరిగా హాల్ టికెట్ తో పాటు, ప్రభుత్వం గుర్తించి అసలు ఫోటో గుర్తింపు కార్డుతో పరీక్ష ప్రారంభించడానికి గంట ముందే పరీక్ష కేంద్రంలోకి ప్రవేశించవలసి ఉంటుందని తెలిపారు. పరీక్ష ఉదయం పరీక్ష ఉ.9.30 నుంచి ఉ .12.00 వరకు నిర్వహిస్తామని అభ్యర్థులనుపరీక్షా కేంద్రంలోకి ఉదయం 8.30 గంటల నుంచి అనుమతించడం జరుగుతుందన్నారు.. పరీక్షలకి హాజరయ్యే అభ్యర్థులు పురుషోత్తమ పట్నం, సీతానగరం గ్రామాలకు వెళ్ళే ఆర్టీసీ బస్సులు ఈ మార్గంలో వెళతాయని తెలిపారు.పరీక్షా కేంద్రం లోకి బ్లు, బ్లాక్ బాల్ పాయింట్ పెన్నులను మాత్రమే అనుమతిస్తారని, ఎలెక్ట్రానిక్ గ్యాడ్జెట్స్, పేపర్లు అనుమతించడం జరగదన్నారు. ఆదివారం నిర్వహిస్తున్న స్క్రీనింగ్ టెస్ట్ కు 696 మంది అభ్యర్థులు హాజరు కానున్నట్లు ఆమేరకు ఏర్పాట్లు చేసుకోవాలని కోరారు. పరీక్షా కేంద్రం వద్ద శాంతిభద్రతలను సక్రమంగా నిర్వహించడం కోసం పరీక్ష రోజున పోలీసు సిబ్బందిని మోహరించడం ద్వారా వేదిక చుట్టూ పోలీసు బందోబస్తు/ భద్రతను అందించాల్సి ఉంటుందన్నారు. పరీక్ష నిర్వహించే సమయంలో పరీక్షా కేంద్రంలో 144 సెక్షన్‌ని ప్రకటించడం మరియు పరీక్షకు హాజరయ్యే విద్యార్థులకు అవసరమైనప్పుడు వైద్య సహాయం అందించడానికి పరీక్షా కేంద్రంలో మెడికల్ కిట్ మరియు ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లతో వైద్య సిబ్బందిని నియమించాలన్నారు.

పరీక్షా కేంద్రాల వద్ద పరీక్ష సమయాలలో నిరంతర విద్యుత్ సరఫరా , కేంద్రంలో అన్ని ఏర్పాట్లను పర్యవేక్షించడం మరియు పరీక్షను సజావుగా నిర్వహించడంపై కళాశాల యాజమాన్యం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఎపిపి ఎస్సి అధికారులు జే. చంద్రరావు,జే. జనార్దన్, జిల్లా సమన్వయ శాఖల ఉద్యోగులు పి పాపారావు, పి. జాన్సన్, శ్యామూల్, కే. నవీన్ కుమార్, ఇతర సమన్వయ శాఖల ఉద్యోగులు సిబ్బంది పాల్గొన్నారు .

## ప్లాస్టిక్ నిషేధం మీద అవగాహన తప్పనిసరి

**మొదటిపేజి తరువాయి**


ఎశ్రీవిద్య, ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమాల్లో ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే చిన్న రాజప్ప పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ప్లాస్టిక్ వినియోగ నిషేధంపై ప్రజల అవగాహన కలిగి ఉండాలన్నారు. అందరూ కలసి ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మెప్మా శాఖల ఆధ్వర్యంలో గుడ్డ సంచులను వ్యాపారులకు, ప్రజలకు ఉచితంగా పంపిణీ చేశారు. అలాగే పచ్చదనం కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలన్నారు. మొక్కల వలన పచ్చదనంతో పాటు వ్యాధుల నుంచి మనల్ని కాపాడే గుణం ఉన్నందున ప్రతి ఒక్కరూ ఇంటి పరిసరాలల్లో మొక్కలు నాటడంతో పాటు గ్రామాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ సందర్భంగా స్వచ్ఛధనం పై మున్సిపల్ కమిషనర్ లు ప్రత్యేక ప్రతిజ్ఞ చేయించారు. అలాగే పెద్దాపురం ఆర్డివో కార్యాలయంలో ఆర్డివో కె శ్రీరణి ఆధ్వర్యంలో, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో డి శ్రీ లలిత ఆధ్వర్యంలో, సామర్లకోట మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో కే హిమ మహేశ్వరి ఆధ్వర్యంలో, స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ తెదేపా పెద్దాపురం మాజీ మున్సిపల్ చైర్మన్ రాజా సూరిబాబు రాజు, సామర్లకోట పట్టణ అధ్యక్షులు అడబాల కుమారస్వామి, గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ బడుగు శ్రీకాంత్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ యార్లగడ్డ రవిచంద్ర ప్రసాద్, మాజీ భీమేశ్వర ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ కంటే జగదీష్ మోహన్, స్థానిక కౌన్సిలర్ చిట్టి మని రాఘవ శ్రీనివాస్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గోలి దొరబాబు, తెదేపా పట్టణ యువత అధ్యక్షులు వల్లూరి దొరబాబు, పట్టణ మహిళా అధ్యక్షురాలు బొందల రామలక్ష్మి, బలుసు శ్రీనివాస్, జనసేన జిల్లా నాయకులు పిట్టా జానకి రామారావు, నియోజక వర్గ సమన్వయ కర్త మంచెం సాయిబాబు, పెద్దాపురం సామర్లకోట మున్సిపాలిటీల పరిధిలోని మున్సిపల్ సిబ్బంది, మెప్మా సిబ్బంది, కూటమి నాయకులు, వ్యాపారులు, ప్రజలు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలు అందించడమే ప్రభుత్వ ధ్యేయం

**మొదటిపేజి తరువాయి**

అందుబాటులో ఉండేలా కృషి చేస్తామన్నారు. అదే విధంగా నాడు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలలో కొన్ని అమలు అవుతున్నాయని, అలాగే మిగతా పథకాలను కూడా త్వరలోనే అమలు చేస్తామని తెలిపారు.అభివృద్ధి సంక్షేమం కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని, అర్హులైనవారందరికీ పథకాలను అందిస్తామని సత్యానందరావు పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రవళి స్పిన్నర్స్‌లో స్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్రమం



**పెరవలి, మేజర్ న్యూస్ :** స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణ ఆంధ్ర కార్యక్రమన్ని తూర్పుగోదావరి జిల్లా పెరవలి మండలం ఖండవల్లి గ్రామంలోని రవళి స్పిన్నర్ లో మార్చి 14వ తేదీ శనివారం సిబ్బంది అందరూ కలిసి ఘనంగా నిర్వహించారు. రవళి స్పిన్నర్స్ కార్మికులు, సిబ్బంది కలసి ఫ్యాక్టరీ పరిసర ప్రాంతాలను శుభ్రపరచి,ప్లాస్టిక్సంచులను తొలగించారు ,ప్లాస్టిక్ వినియోగం తగ్గించాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఫైనాన్స్ మేనేజర్ శాంతయ్య, మానవ వనరుల అభివృద్ధి విభాగం అధికారి స్వామి,సురేష్,సిబ్బంది నటరాజ్, వెంకటస్వామి, సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో కార్మికులతో ప్రతిజ్ఞ చేయించి పరిసరాలను శుభ్రపరిచారు.

## స్వర్ణాంధ్ర స్వచ్ఛంధ్ర



**జగ్గంపేట,మేజర్‌న్యూస్ :** 3వ శనివారం ఐసీడీస్ ఆఫీస్ జగ్గంపేట నందు స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం సిడిపిఓ ఎం పూర్ణిమ అధ్యక్షతన జరిగింది . సుపోషిత గ్రామాల దిశగా ముందడుగు వేయాలని ,అందమైన, ఆరోగ్యకరమైన, ఆహ్లాదకరమైన, వాతావరణం కోసం భావితరాల భవిష్యత్ కొరకు ప్లాస్టిక్ వాడకం తగ్గించాలని, ప్లాస్టిక్ వాడకం వల్ల భూమి,గాలి ,నీరు,వాతావరణం కలుషితమవుతున్నాయని, అందరూ దైనందిన కార్యక్రమంలో ప్లాస్టిక్ నిత్యావసరం అయ్యి ందని, నిరోధించుటకు మనం అందరం ముందడుగు వేయలి ఎంపీడీవో చంద్రశేఖర్ అన్నారు ఈ కార్యక్ర మంలో పిఓపిఆర్డి సూర్య భాస్కరరావు వెలుగు ఏపిఎం బి ప్రశాంతి పాల్గొని మాట్లాడినారు ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం మహిళా పోలీసు అంగన్వాడి కార్యకర్తలు హెల్పర్స్ పాల్గొని జగ్గంపేట పురవీధులలో ప్లాస్టిక్ వాడకం నిషేధించాలని ర్యాలీ నిర్వహించినారు.

## ఉన్నతి రుణాల చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే సత్యానందరావ

కొత్తపేట, మేజర్ న్యూస్ : ప్రధాన మంత్రి అనుసుచిత్ జాతి అభ్యుదయ యోజన పథకం లబ్ధిదారులకు కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు చెక్కులను మరియు స్వయం సహాయక సంఘాల మహిళా వ్యాపార వేత్తలకు చెక్కుల పంపిణీ చేశారు.రావులపాలెం కొత్తకాలనీలో మండల మహిళా సమాఖ్య కార్యాలయం వద్ద జరిగిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. రాష్ట్ర తెలుగురైతు ప్రధాన కార్యదర్శి ఆకుల రామకృష్ణ తదితరులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ నాడు ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ప్రారంభించిన డ్వాక్రా గ్రూపులు నేడు విశిష్ట ఫలితాలను ఇవ్వడంతో పాటు మహిళల ఆర్థిక స్థితిగతులను మెరుగు పర్చేందుకు దోహదపడిందని తెలిపారు.పది కోట్ల రూపాయల రుణాలు మండలంలో మహిళలు పొందబోతున్నారని చెప్పారు.మహిళలను వ్యాపార వేత్తలుగా తీర్చిదిద్ది,మహిళలను అన్ని రంగాల్లో భాగస్వాములను చేసేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే సత్యానందరావు పేర్కొన్నారు.

## పునరావాస కాలనీలకు తరలింపుకు చర్యలు చేపట్టండి

**మొదటిపేజి తరువాయి**

భూములను గుర్తించాలని పేర్కొన్నారు. రైతులకు మొట్ట భూములు, పల్లపు భూములలో ఏది కావాలంటే అటువంటి భూములను గుర్తించి రైతులకు అందించాలని చెప్పారు. భూ సేకరణ, పునరావాస కల్పన ప్రక్రియ వేగంగా పూర్తి చేయాలని స్పష్టం చేసారు. పునరావాస కాలనీలలో అసంపూర్తిగా ఉన్న పనులను పూర్తి చేసి నిర్వాసితులను తరలింపుకు ప్రణాకలు తయారు చేయాలన్నారు.ఈ సమావేశంలో పోలవరం ప్రాజెక్టు పరిపాలనాధికారి వి.అభిషేక్, స్పెషల్ కలెక్టర్ సరళా వందనం, చింతూరు ఐటిడి ఏపిఓ అపూర్వ భరత్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ నిడదవోలు దిశగా అడుగులు

**మొదటిపేజి తరువాయి**

విజయవంతం కావాలని ఆకాంక్షించారు.రాష్ట్రంలోని ప్రతి గ్రామం, ప్రతి పట్టణం,ప్రతినగరంప్లాస్టిక్ రహిత ప్రాంతాలుగా తయారుచేయాలన్న లక్ష్యంతోముందుకు వెళ్తున్నామన్నారు. కాలుష్యానికి దూరంగా పరిశుభ్రతకు పెద్దపీట వేసి మన ప్రాంతాలను బాగు చేసుకోవాలన్న ఉద్దేశంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా చేపట్టిన బృహత్తర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. దీర్ఘకాలికంగా కొనసాగేఈ కార్యక్ర మం ద్వారా మార్పు తీసుకువచ్చి లక్ష్యాన్ని సాధిస్తా మని ధీమా వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరూ తమ ఇంటి వద్ద ప్లాస్టిక్ వినియోగం లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. తడిచెత్త, పొడిచెత్త వేరు చేసే విషయంలో ప్రభుత్వం సూచించిన విధానాలను పాటించాలన్నారు. స్వచ్ఛత కార్యక్రమాలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు అన్నిప్రాంతాల్లో ర్యాలీలు, మానవహారాలు,ప్రతిజ్ఞవంటి కార్యక్రమాలు చేపడుతున్నామ న్నారు. అన్నివర్గాల ప్రజలు ఈ కార్యక్రమంలో భాగస్వాములై పరిశుభ్రమైన, స్వచ్ఛ ప్రాంతాలుగా తమ ప్రాంతాలను రూపొందించుకోవాల న్నారు. తమ చిన్నతనంలో ప్లాస్టిక్ ను వినియోగించేవాళ్లం కాదని గుర్తుచేశారు.కాల క్రమంలో జీవితాన్ని సుఖమయం చేసుకునే భాగంలో దుఖఃమయం చేసుకుంటున్నామని వివరించారు. ప్లాస్టిక్ రహిత సమాజం కోసం ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని, ముందుగా ఎవరికి వారు చైతన్యం అవ్వాలని సూచించారు.

## చిత్తశుద్ధితో స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర

**మొదటిపేజి తరువాయి**

రాష్ట్రమంతా నేడు కార్యక్రమం నిర్వహించు కుంటున్నామని, ప్రజలు ఆరోగ్యంగా ఉండాలంటే స్వచ్ఛత అనేది ముందు మన వ్యక్తిగతంగా మన నుంచేప్రారంభం కావాలన్నా రు. పారిశుద్ధ్య నిర్వహణ బాధ్యత మున్సిపల్ కార్మికులు, పంచాయతీ కార్మికులదే కాదని ఇది ప్రతి ఒక్కరి బాధ్యతని ఆయన స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరూ స్వచ్ఛతనుఒకఉద్యమంగా తీసుకొని ఆరోగ్యా న్ని పెంపొందించుకునే విధంగా మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆయన పిలుపుని చ్చారు.కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడు తూ జిల్లాలో స్వర్ణాంధ్ర– స్వచ్ఛఆంధ్ర కార్యక్రమం ప్రతి నెల మూడవ శనివారం సక్రమంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతినెల ఒక ప్రత్యేక అంశంపై కార్యక్రమాన్ని తీసుకొని దానిని పాటించడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ నెల సింగిల్ యూస్ ప్లాస్టిక్ ను వాడడం తగ్గించడం తద్వారా ప్రత్యామ్నాయ వస్తువుల వినియోగంపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ప్రతి నెల మూడవ శనివారం అందరూ స్వచ్ఛందంగా ఈ కార్యక్రమంలో పాల్గొనాలని కలెక్టర్ షణ్మోహన్ పిలుపునిచ్చారు.. ప్రతి ఒక్కరు ఈ కార్యాలయంలో భాగస్వామ్యం పాఠశాలలోను, తమ గ్రామంలో, తమ ఇంటి వద్ద స్వర్ణాంధ్ర కార్యక్రమంలో పాల్గొనాలని కలెక్టర్ సూచించారు. కొండయ్యపాలెం శారదా దేవి గుడి సెంటర్ వద్ద ప్లాస్టిక్ వాడకం వల్ల జరిగే అనర్థాలు, ప్రత్యామ్నాయ వస్తువుల వినియోగంపై అవగాహన కల్పిస్తూ ప్రదర్శనను ఏర్పాటు చేసిన స్టాల్ ను ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ ప్రారంభించారు. కార్యక్రమంలో పాల్గొన్న వారు అందరూ ఫ్లెక్సీ బ్యానర్ పై సంతకాలు చేశారు. సెల్ఫీ పాయింటులో జిల్లా ఇన్చార్జి అధికారి, జిల్లా కలెక్టర్, జేసీ, ట్రైనీ కలెక్టర్ ఫోటోలు దిగారు.కార్యక్రమంలో భాగంగా శ్యామ్ ఇనిస్టిట్యూట్ విద్యార్థులచే మానవహారం ఏర్పాటు చేసి స్వచ్ఛత ప్రతిజ్ఞను చేయించారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ సిబ్బందితో నిర్వహించిన రంగోలి కార్యక్రమాన్ని జిల్లా ఇన్చార్జి అధికారి, జిల్లా కలెక్టర్ షణ్మోహన్, డీఆర్వో వెంకటరావు తదితరులు పరిశీలించారు.కార్యక్రమంలో డిఎంహెచ్ఓ డా. జె.నరసింహ నాయక్, డ్వామా పీడీ ఎ వెంకటలక్ష్మి, కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ అదనపు కమిషనర్ కేటీ.సుధాకర్ టౌన్ ప్లానింగ్ అధికారి రామకృష్ణ, ఎంహెచ్ఓ పృధ్వీ చరణ్, వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, కలెక్టరేట్ వివిధ విభాగాల అధిపతులు సిబ్బంది, తదితరులువిద్యార్థినులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని నిర్వహించిన ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాల విద్యార్థులు

### పరిసరాల పరిశుభ్రత వ్యక్తిగత బాధ్యత
### - డైరెక్టర్ డాక్టర్ నాయుడు



**కాకినాడ,మేజర్న్యూస్ :**స్థానిక ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాల(స్వయం ప్రతిపత్తి) జాతీయ సేవా పథకం , కాకినాడ యువజన సర్వీసులశాఖ సంయుక్త ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బిఈవిఎల్ నాయుడు తెలిపారు. కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్మోహన్ సూచనల మేరకు ఆదిత్య కళాశాలలో స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు బృందాలుగా విడిపోయి కళాశాల పరిసర ప్రాంతాలను, సమీపంలో గల పబ్లిక్ పార్క్ ను శుభ్రపరిచారు. ప్లాస్టిక్ వ్యర్థాలను , పొడి చెత్తను సేకరించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు మాట్లాడుతూ కమ్యూనిటీ సర్వీస్లో కార్యక్రమాలలో విద్యార్థులు పాల్గొనాలని అన్నారు. ప్రభుత్వ సూచనల మేరకు ప్రతి మూడో శనివారం స్వచ్ఛత కార్యక్రమాలను నిర్వహించాలని అన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఈ విషయమై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగించాలని అన్నారు. కార్యక్రమానికి విచ్చేసిన సెట్రాజ్ సీఈవో కె ఎస్ వి కాశీ విశ్వేశ్వర రావు మాట్లాడుతూ స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో పాల్గొన్న ఆదిత్య ఎన్ఎస్ఎస్ వాలంటీర్లను అభినందించారు. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని, ఆవరణ వ్యవస్థను రక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఎన్ఎస్ఎస్ విద్యార్థులు ప్రజలలోకి తీసుకువెళ్లి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు కాకినాడ ఎన్టీఆర్ బీచ్లో "స్వచ్ఛత" కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులు బృందాలుగా విడిపోయి జలచరాలకు ఇబ్బంది కలిగించే ప్లాస్టిక్ స్పూన్ లను, వలముక్కలను, ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించి సూర్యారావుపేట పారిశుద్ధ్య సిబ్బందికి అందజేశారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఎన్ ఎస్ ఎస్ బృందాన్ని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రెటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి, డైరెక్టర్ డాక్టర్ నాయుడు అభినందించారు. ఈ కార్యక్రమంలో సెట్రాజ్ కార్యాలయ సిబ్బంది గౌతమ్, వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ, ఇంచార్జ్ మూర్తి, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం అధికారులు టి తేజేశ్వరరావు, ఐ గౌరీ ప్రియ, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు

# స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సత్యానందరావు

ఆలమూరు, మేజర్ న్యూస్ : చింతలూరు గ్రామంలో జరిగిన స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమం కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పాల్గొన్నారు. ఆర్డీఓ శ్రీకర్,డీఎస్పీ సుంకర మురళి మోహన్ పాల్గొన్న ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టినఈ కార్యక్రమాన్ని చిత్తశుద్ధితో నిర్వహించాలని, ప్రతిఒక్కరు బాధ్యతగా పని చేయాలని పిలుపునిచ్చారు.ప్రతి నెలా మూడవ శనివారం ఈ స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమం జరుగు తుందని చెప్పారు.పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని,తడి చెత్త పొడి చెత్తను సేకరించి శుభ్రం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు.మెగా క్లీనింగ్ డ్రైవ్ వంటి కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని,అలాగే ప్రజలు కూడా ఈ స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగస్వాములు కావాలని సత్యానందరావు పిలుపునిచ్చారు.స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞ చేశారు.అనంతరం స్థానిక పాఠశాల విద్యార్థులకు ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించే విధంగా స్టెయిన్లెస్ స్టీల్ వాటర్ బాటిళ్లను,క్లాత్ బ్యాగులను




సత్యానందరావు ఉచితంగా పంపిణి చేసారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆదిత్య డిగ్రీ కళాశాలలో ఘనంగా' పై' డే శాస్త్రాలలో గణిత శాస్త్రం రారాజు

### - ఏజీవిఎస్ ప్రసాద్




**కాకినాడ, మేజర్న్యూస్ :** స్థానిక ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాల (స్వయం ప్రతిపత్తి) గణితశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో 'పై'డే కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీ జీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు తెలిపారు. గణిత శాస్త్ర సాధనలో పై కీలక పాత్ర వహిస్తుంది. పై యొక్క విలువ 3.14159...ఈ విలువ ఆధారంగా గణిత శాస్త్రవేత్తలు, మేధావులు ప్రతీ సంవత్సరం మార్చి నెల 14 వ తేదిన "పై " డే గా జరుపుకుంటారు. ఈ సందర్భంగా ఆదిత్య డిగ్రీ కళాశాల గణిత శాస్త్ర విద్యార్థులు " పై" ని పోస్టర్ ప్రజెంటేషన్ రూపంలో తయారుచేసి వినూత్నంగా పై డే జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన అఖిల్ జూనియర్ కళాశాల డైరెక్టర్ ఏ జీ వి ఎస్ ప్రసాద్ మాట్లాడుతూ శాస్త్రాలలో గణిత శాస్త్రం రారాజు అని అన్నారు. విద్యార్థులు గణితంపై పట్టు సంపాదించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నిర్వహించిన పోస్టర్ ప్రజెంటేషన్ పోటీలలో విజేతలకు ప్రశంసా పత్రాలను మరియు జ్ఞాపికలను అందించారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన గణిత శాస్త్ర విభాగాన్ని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి, డైరెక్టర్ డాక్టర్ నాయుడు అభినందించారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ, క్యాంపస్ ఇన్చార్జి మూర్తి, గణిత శాస్త్ర విభాగాధిపతి సంతోష్ భాష్యం, యు మల్లికార్జునరావు మరియు గణిత శాస్త్ర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# స్వచ్ఛాంధ్రప్రదేశ్ సాధనకు శక్తివంచన లేకుండా కృషి చేస్తా

### - సామాజిక ఉద్యమకారుడు పాటంశెట్టి సూర్యచంద్ర



**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆహ్వానం మేరకు ప్రతి నెల మూడవ శనివారం రోజున ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమంలో పాల్గొనటానికి తణుకు రావలసిందిగా ముఖ్య మంత్రి గారి కార్యాలయం నుండి వచ్చిన పిలుపుమేరకు స్వచ్ఛఆంధ్రప్రదేశ్ కార్యక్రమంలో ఈరోజు పాల్గొన్నానని, స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమానికి గతంలో మీరు చేసిన సేవలు, శిక్షణా తరగతులు, ప్రజలను చైతన్యపరిచే విధానం మరువలేనిదని మరలా స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ సాధనకు విజన్ 2047 నిర్మాణానికి మీ అనుభవం అవసరమని స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ కార్యక్రమాలలో పాల్గొని స్వర్ణాంధ్రప్రదేశ్ సాధనకు కృషి చేయాలని గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నన్ను కోరడం చాలా ఆనందాన్నిచ్చిందని సూర్యచంద్ర తెలిపారు. గతంలోనూ మరియు ప్రస్తుత కాలంలో నేను చేస్తున్న సేవలను గుర్తించి గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు నన్ను అభినందించి, అవార్డు ప్రధానం చేసి ప్రోత్సహిం చడం చాలా ఆనందాన్నిచ్చిందని పాటంశెట్టి సూర్యచంద్ర తెలిపారు. ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు, ఉప ముఖ్యమంత్రివర్యులు శ్రీ కొణిదల పవన్ కళ్యాణ్ గారి ఆశయ సాధన కోసం స్వచ్ఛాంధ్రప్రదేశ్ , స్వర్ణాంధ్రప్రదేశ్ నిర్మాణానికి మంచి సమాజం కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తానని పాటంశెట్టి సూర్యచంద్ర స్పష్టం చేశారు.

## నియోజకవర్గ ప్రజల కోసం అనునిత్యం పని చేస్తా : ఎమ్మెల్యే సత్యానందరావు

**- బాధితునికి రూ 2.50 లక్షల సీఎంఆర్ఎఫ్ ఎల్ ఓ సీని అందించిన ఎమ్మెల్యే**

**- ముఖ్యమంత్రి చంద్రబాబుకు ధన్యవాదాలు తెలిపిన షణ్ముఖ్ కుటుంబ సభ్యులు**



**కొత్తపేట, మేజర్ న్యూస్ :** నియోజకవర్గ ప్రజల కోసం అనునిత్యం పని చేస్తానని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు తెలిపారు.ఆలమూరు మండలం పెదపల్ల గ్రామానికి చెందిన గిద్ద మహేష్ భీమేశ్వర షణ్ముఖ్ అమలాపురం కిమ్స్ ఆసుపత్రిలో వైద్య చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్నారని వారి అవసరార్థం 2.50 లక్షల రూపాయల ఎల్ ఓ సీ మంజూరు చేయించినట్లు తెలిపారు. ఈ పత్రాన్ని బాధితునికి అందజేసినట్లు సత్యానందరావు వివరించారు.తన నియోజకవర్గ ప్రజల కోసం నిరంతరం కృషి చేస్తున్న ఎమ్మెల్యే సత్యానందరావుకు మరియు ఉదార స్వభావం కలిగిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు షణ్ముఖ్ కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు.

### చింతలూరులో సీసీ రోడ్డు మరియు గోదామును ప్రారంభించిన ఎమ్మెల్యే సత్యానందరావు



**చింతలూరు,మేజర్న్యూస్ :** చింతలూరు గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా 15 లక్షల రూపాయల తో నిర్మించిన సీసీ రోడ్డును అలాగే ఓఎంజీసీ మరియు పంచాయితీ రాజ్ శాఖ సహకారంతో 15 లక్షల రూపా యలతో రైతుల అవసరార్థం ధాన్యం,ఎరువులు నిలవ చేసుకొనుటకు నిర్మించిన గోదామును కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ప్రారంభించారు. గ్రామాన్ని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు.

# పరిసరాలను పరిశుభ్రతలో ప్రజలు భాగస్వామ్యం కావాలి

**- జిల్లా ఇన్చార్జ్ అధికారి పి.రవి సుభాష్ పిలుపు**



**ముమ్మిడివరం, మేజర్ న్యూస్ :** పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి పర్యావరణాన్ని కాపాడుకోవడంలో ప్రజలందరూ భాగస్వామ్యులు అవ్వాలని జిల్లా ఇన్చార్జ్ అధికారి పి రవి సుభాష్ పిలుపునిచ్చారు. శనివారం ముమ్మిడివరం మండలం అనాతవరం గ్రామంలో ఎస్ డబ్ల్యూ పిసి షెడ్డును ఆయన పరిశీలించారు. అనంతరం స్వచ్ఛంద స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. ప్రతి నెల మూడో శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోందని.. 2025 జనవరి నెల నుంచి ప్రతి నెలా ఒక ఇతివృత్తంతో స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. మార్చి నెలలో "సింగిల్ యూస్డ్ ప్లాస్టిక్ ను నిషేదిద్దాం-పునర్వినియోగ వస్తువులను ప్రోత్సహిద్దాం" అనే ఇతివృత్తంతో స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుం దన్నారు. స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా ప్లాస్టిక్ వినియోగం కారణంగా జరిగే హానిని ప్రజలకు తెలియజేయడంలో అధికారులు ప్రజాప్రతినిధులే కాకుండా పాత్రికేయులు విద్యార్థులు అందరూ బాధ్యత వహించాలన్నారు. ప్లాస్టిక్ సంచుల వాడకం కారణంగా ఆరోగ్యం దెబ్బతింటుందని.. ప్లాస్టిక్ పాత్రలలో ఆహారం హానికరమని ప్లాస్టిక్ పాత్రలు సంచులకు బదులుగా ప్రత్యామ్నాయ వస్తువులను వినియోగించాలని సూచించారు. కాగితపు/గుడ్డ సంచులు, జూట్ సంచులు వాడడం ద్వారా పర్యావరణాన్ని కాపాడుకోవచ్చు అన్నారు. ఒక్కసారి వాడి పారవేసే ప్లాస్టిక్ వస్తువులను వాడవద్దని.. ప్లాస్టిక్ కాలుష్యాన్ని నివారించడానికి అందరూ భాగస్వాములు అవ్వాలని ఆయన పిలుపునిచ్చారు. గ్రామాలలో ఇళ్ల నుంచి చెత్తను సేకరించేటప్పుడు పొడి,తడి చెత్తను వేరు చేసి సేకరించి చెత్త నుండి సంపద తయారు చేసే కేంద్రాలకు తరలించాలన్నారు. తడి పొడి చెత్తను వేరువేరుగా పారిశుద్ధ్య కార్మికులకు అందించాలనే విషయంపై గ్రామాలలో అవగాహన కల్పించాలన్నారు. స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ద్వారా పారిశుద్ధ్య నిర్వహణకు అవసరమైన పరికరాలను సమకూర్చుకునే విధంగా జిల్లా యంత్రాంగం ప్రత్యేకంగా దృష్టి సారించాలన్నారు. పరిసరాలను గ్రామాలను శుభ్రంగా ఉంచుకోవడం నిత్య కార్యంగా భావించి చర్యలు చేపట్టాలన్నారు. విద్యార్థులందరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతోపాటు చుట్టుపక్కల ఉన్నవారికి అవగాహన కల్పించాలన్నారు. సమాజంలో చిన్న చిన్న మార్పులు తీసుకురావడం ద్వారా పరిసరాల పరిశుభ్రత అనే లక్ష్యాన్ని చేరుకోగలమన్నారు. పాఠశాలలు ఆసుపత్రులు పరిశుభ్రంగా లేకపోతే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిశుభ్రంగా ఉంచేలా ప్రజలందరూ వారి బాధ్యతను అధికారులకు గుర్తు చేయాలన్నారు. జిల్లాలోని 385 గ్రామపంచా యతీలకు గాను 268 గ్రామ పంచాయతీలలో ఎస్డబ్ల్యూపిసి షెడ్ల నిర్మాణం పూర్తయిందని..117 గ్రామ పంచాయతీలలో షెడ్ల నిర్మాణం జరగాల్సి ఉందని అధికారులు జిల్లా ఇన్చార్జ్ అధికారి దృష్టికి తీసుకువ చ్చారు. జాయింట్ కలెక్టర్ టి నిషాంతి మాట్లాడుతూ.. అనాతవరం గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని.. ప్రజలందరూ స్వచ్ఛతను పాటించాలని సూచించారు..అనంతరం మన రాష్ట్రాన్ని దేశాన్ని ప్లాస్టిక్ నుండి విముక్తి కల్పిద్దామంటూ నిర్వహించిన ర్యాలీలో జిల్లా ఇన్చార్జి అధికారి , జాయింట్ కలెక్టర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామపంచాయతీ అధికారి డి శాంత లక్ష్మి, ముమ్మిడివరం ఎమ్మార్వో సుబ్బలక్ష్మి, ప్రజా ప్రతినిధులు, అధికారులు, విద్యార్థులు, పారిశుద్ధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# అందరి కృషితో ప్లాస్టిక్ నిషేధం సాధ్యం

**- ప్రతీ ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలి**
**- ఎమ్మెల్యే రాజప్ప**



**పెద్దాపురం,మేజర్న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివాస్ కార్యక్రమంలో భాగంగా మూడవ శనివారం పెద్దాపురం పురపాలక సంఘం నందు మున్సిపల్ డిఇ ప్రకాశరావు ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర దివాస్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప, రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహణ కార్యదర్శి, మున్సిపల్ మాజీ ఛైర్మన్ రాజా సూరిబాబురాజులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్లాస్టిక్ సంచుల వాడకం మానేద్దం, ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుకుందాం, కాగితపు / గుడ్డ సంచులు వాడి పర్యావరణాన్ని కాపాడుకోవాలని, అలాగే అందరి కృషితో ప్లాస్టిక్ నిషేధం సాధ్యమని, ప్రతీ ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణం పరిరక్షించాలని తెలిపారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. దీనికి ముందుగా ప్రతీ ఒక్కరితో ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షులు రంధి సత్యనారాయణ, టిడిపి నాయకులు తూతిక రాజు, బేదంపూడి సత్తిబాబు, ఎ.వి.శాస్త్రి, కురందాసు గణేష్, బొడ్డు ఉదయ్ శంకర్, తాళాబత్తుల సాయి, నాళం సూరిబాబు, కొల్లి రాజు, జల్దాని బాబీ, పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు, మున్సిపల్ మేనేజర్ యు.జ్యోతిరాణి, శానిటరీ ఇన్స్పెక్టర్ ఆదినారాయణ, ఆర్వో వేదుల చంద్రశేఖరం, ఆర్ఐ గంగాధరం, శానిటరీ సెక్రటరీలు, మున్సిపల్ సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# సింగిల్ యూజ్ ప్లాస్టిక్ను నిర్మూలిద్దాం

**- డిప్యూటీ కలెక్టర్ అంబేద్కర్**



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** మండలంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వడకాన్ని పూర్తిగా నిర్మూలిద్దామని రంపచోడవరం డిప్యూటీ కలెక్టర్ మండల స్పెషల్ ఆఫీసర్ బి అంబేద్కర్అన్నారు. శనివారంరాజ వొమ్మంగి గ్రామ సచివాలయం వద్ద గ్రామ సర్పంచ్ గొల్లపూడి రమణి అధ్యక్షతన అధికారులు స్థానిక వర్తకులతోసమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అబ్రహం మాట్లాడుతూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ని ఏప్రిల్ 1 నుండి పూర్తి స్థాయిలో బ్యాన్ చేయడం జరుగుతుందన్నారు. ప్రస్తుత కాలంలో సింగల్ యూజ్ ప్లాస్టిక్ వల్ల అనేక అనర్థాలు ఉన్నాయని ఒకసారి యూజ్ చేసి పాడేసిన ప్లాస్టిక్ కవర్లు భూమిలో కరగక పోవడం వల్ల భూగర్భ జలాల అడగంటి మానవ మునుగడకే ముప్పు వాటిళ్లుతుందన్నారు. 25 ఏళ్ల క్రితం జ్యూట్ బ్యాగ్ లు, తాటి ఆకు బుట్టలు వాడకంలో ఉండే వన్నారు. అనంతరం పాఠశాల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించిస్థానిక అల్లూరు జంక్షన్ చేరుకున్నారు.. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించుకుందాం, ఆరోగ్యాన్ని కాపాడుకుందాం. ప్లాస్టిక్ కవర్ వద్దు, కాటన్ కవర్ ముద్దు, ప్లాస్టిక్ వాడకం మానేద్దాం- భూమికి జీవం పోద్దాం అనే నినాదాలుతో భారీ ర్యాలీ సాగింది. అల్లూరి జంక్షన్ లో అధికారులు స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు.ఎంపీడీవో యాదగిరే శ్వరరావు, తహసిల్దార్ అల్లు సత్యనారాయణ, ఎం ఈ ఓ సత్యనారాయణ దొర, సిడిపిఓ దేవమణి, ఏపీఓ రెడ్డి బాబు,సచివాలయ సిబ్బంది, గొల్ల పూడి పెద్దిరాజు,కనిగిరి వీరబాబు,ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

# క్యారమ్ బోర్డ్ క్రీడ పట్ల ఆసక్తిని వెల్లడించిన కలక్టర్



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** బిజీ బిజీ సమీక్షలో భాగంగా శనివారం సాయంత్రం జిల్లా కలెక్టర్ రాజమహేంద్రవరం నగర పాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో పాల్గొన్నారు. సమావేశం అనంతరం తిరిగి క్యాంపు కార్యాలయానికి బయలుదేరే సమయంలో నగరపాలక సంస్థ కార్యాలయ గ్రౌండ్ ఫ్లోర్లో ఉన్న క్యారమ్ బోర్డ్ మీద కలక్టర్ ప్రశాంతి దృష్టి పెట్టడం జరిగింది. అదే సమయంలో ఎస్పీ డి నరసింహ కిషోర్, మునిసిపల్ కమిషనర్ కేతన గార్గ్లతో కలిసి కలెక్టరు క్యారెమ్స్ ఆడడం జరిగింది. ఇండోర్ గేమ్స్లలో క్యారమ్ బోర్డ్ కి ఒక ప్రత్యేక గుర్తింపు ఉందని, కలక్టర్ క్యారమ్బోర్డ్ క్రీడ పట్ల తనకున్న ఆసక్తీని కనపరచడం జరిగింది.

# గొల్లపేటలో చోరీ



**ధవళేశ్వరం,మేజర్న్యూస్:** ధవళేశ్వరంలో వరుస దొంగత నాలతో ప్రజలు హడలెత్తిపోతు న్నారు. గత కొన్ని రోజుల క్రితం మహిళ మెడలో గొలుసు దొం గలిం చిన ఘటన మరువ కము ందే ధవళేశ్వరంలోని జి.టి.పి.ఎస్ క్వాటర్స్ వెనుకవైపు గల గొల్లపేట వాటర్ ట్యాంక్ వీధి నందు దొంగతనం జరిగింది. వివరాల ప్రకారం ఇంటి యజమాని చొప్పరహరీష్ గురువారం ఊరు వెళ్లడంతో తిరిగి శనివారం మధ్యాహ్నం వచ్చి చూడగా తలుపు గెడ పెకిలించి ఉండడంతో అనుమానం వచ్చి వెనక వైపు చూడడంతో వెనుకవైపు తలుపు ఓపెన్ చేసి ఉండడంతో ధవళేశ్వరం పోలీసులకు సమాచా రం ఇచ్చారు. ధవలేశ్వరం సీఐ టీ.గణేష్ ఎస్సై క్రాంతి పోలీసులు వచ్చి చూడగా ఇంట్లో బీరువా తాళాలు తెరిచి బీరువాలో ఉన్న వెండి వస్తువులు , నగదు, మరియు 40 ఇంచెస్ స్మార్ట్ టీవీ ను దొంగలు దొంగలించారు. క్లూస్ టీం వచ్చి వేలిముద్రలను వివరాలను సేకరించడం జరిగింది. సిఐ టి. గణేష్ కేసు నమోదు చేశారు.

# తాడిపూడి మృతుల కుటుంబాలకు ఎంపీ పురందేశ్వరి ఆర్థిక సహాయం

**- ఒక్కో కుటుంబానికి రూ.50 వేలు చొప్పున**
**రూ.2 లక్షలు 50 వేలు ఆర్థిక సహాయం**



**తాళ్లపూడి,మేజర్న్యూస్ :** కొవ్వూరు నియోజవర్గం తాళ్లపూడి మండలం తాడిపూడిలో మహాశివరాత్రి నాడు గోదావరిలో స్నానానికి వెళ్లి ఐదుగురు యువకులు మరణించిన ఘటనలో మృతుల కుటుంబాలను రాజమండ్రీ పార్లమెంట్ సభ్యురాలు / రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి శనివారం పరామర్శించారు. ఘటన నేపథ్యంలో వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. ఒక్కొక్క కుటుంబానికి రూ 50వేల రూపాయల చొప్పున వ్యక్తిగత ఆర్థిక సాయం అందజేసారు. ప్రభుత్వ పరంగా ఉపాధి కల్పన విషయంలో తగిన చర్యలు తీసుకుంటామని ఆ కుటుంబానికి హామీ ఇచ్చారు. ఎమ్మెల్సీ సోము వీర్రాజు , కొవ్వూరు శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు, కొవ్వూరు ఆర్డీవో రాణి సుస్మిత , జిల్లా నాయకులు పిక్కి నాగేంద్ర, అధికారులు, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.- కుమార దేవం ఎత్తిపోతల పథకం పరిశీలన...అనంతరం కుమా రదేవం ఎత్తిపోతల పథకంను ఎంపీ పురందేశ్వరి పరిశీలించారు. ఎత్తిపోతల పథకం మరమ్మత్తులకు ఐదు కోట్ల వరకు అవుతుందని ఇరిగేషన్ అధికారులు ఎంపికి వివరించారు. ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరనున్నట్లు ఎంపీ దగ్గుబాటి పురంధేశ్వరి తెలియ చేశారు.

# ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలు సమర్ధవంతంగా చేపట్టాలి

- " సరైన వ్యక్తి సరైన స్థలం " విధానం అన్న అధికారుల పనితీరు సమీక్షించడం జరుగుతుంది
- ఐవిఆర్ఎస్ ఫిర్యాదుల పరిష్కార విషయంలో సంతృప్తి స్థాయి నూరుశాతం ఫలితాలు సాధించాలి
- సాసా " స్వర్ణాంధ్ర స్వచ్ఛంధ్ర " కార్యక్రమం రానున్న రోజుల్లో మరింత సమర్ధవంతంగా అమలు చేయాలి
- జిల్లా నిర్దేశించిన ప్రగతికి అనుగుణంగా లక్ష్యం సాధించని అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుంది
- జిల్లా అధికారుల పనితీరుకు నిదర్శనం పిజిఆర్ఎస్ పరిష్కార విధానం
- ప్రత్యేక అధికారి ప్రవీణ్ కుమార్



**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ :** జిల్లా స్థాయిలో ప్రభుత్వ ప్రాధాన్యతా కార్యక్రమాల అమలు తీరుపై కీలకమైన పురోగతి చొరవను పర్యవేక్షణ చెయ్యడం జరుగుతుందని జిల్లా ప్రత్యేక అధికారి, రాష్ట్ర మైన్స్ అండ్ జుయాలజి శాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు. స్థానిక కలక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా పురోగతి పై జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి, ఎస్పి డి.నరసింహ కిషోర్, మునిసిపల్ కమిషనర్ కేతన గార్గ్ లతో కలిసి ప్రత్యేక అధికారి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, రాష్ట్ర స్థాయిలో నిర్దేశించిన లక్ష్యాలను, మార్గదర్శకాలు జిల్లా స్థాయిలో అమలు తీరును సమీక్షించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఆయా శాఖలకు సంబంధించిన లక్ష్యాలను,ప్రాధాన్యత కార్యక్రమాలు చేపట్టడంలో నిబద్ధత కలిగి ఉండాలన్నారు.ప్రజాపరిపాలన వ్యవస్థ నేపధ్యంలో పార దర్శకత, జవాబుదారీతనం, అవినీతి ఆరోపణలు లేకుండా చూడాలని స్పష్టం చేశారు. అందులో భాగంగానే ఐవిఆర్ఎస్ విధానంలో ప్రజల నుంచి ప్రత్యక్షంగా ఆయా శాఖల ఉద్యోగులు విధులు బాధ్యతలు నేపధ్యంపై ఆరోపణలను స్వీకరించడం జరుగుతున్నట్లు తెలిపారు. జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి అధ్వర్యంలో ప్రభుత్వ ప్రాదాన్యత కార్యక్రమాల అమలు తీరుపై నివేదిక అందచేయాలని ఆదేశించారు. పెన్షన్ల పంపిణీ, ప్రజా పంపిణీ వ్యవస్థ, హౌసింగ్ , ధాన్యం సేకరణ – కొనుగోళ్లు, రీ సర్వే, పాట్ హోల్స్ , సంక్షేమ శాఖ పథకాలు అమలు, బ్యాంకు లింకేజ్, మైన్స్, బీజీఆర్ఎస్ , వ్యవసాయ అనుబంధ శాఖలు, పశు సంవర్ధక, మత్స్య శాఖ, పరిశ్రమలు, విద్యా శాఖ, పర్యటక, జీఎస్టీ, సేల్స్ ట్యాక్స్ , ఎక్సైజ్ , రెవెన్యూ ఆదాయం పై సమీక్ష నిర్వహించారు. నిర్దేశించిన ప్రగతికి అనుగుణంగా లక్ష్యం సాధించని అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుంది. శాఖల పనితీరు పై రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా కలెక్టర్‌ల సమావేశంలో సమీక్షించే తీరుకి అనుగుణంగా జిల్లా అధికారులు సూక్ష్మ స్థాయి ప్రణాళికలు అమలు తీరును సమీక్షించడం జరుగుతుందని ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లోనూ విధులు నిర్వహిస్తున్న క్రమంలోప్రభుత్వప్రాధాన్యత కార్యక్రమాలు సమర్థ వంతంగా ప్రజలకి అందచేసే బాధ్యత జిల్లా అధికారులపై ఉందన్నారు. జిల్లా కలెక్టర్ స్థాయిలో ప్రగతి తీరును బట్టి మీ పనితీరును మెరుగు పరచడానికి తగిన సూచనల ఇవ్వడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. బాధ్యతలను నిర్వర్తించడంలో వెనుకాడవద్దని, సమయ పాలన ఖచ్చితంగా పాటించాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి, ఎస్పి డీ నరసింహ కిషోర్, మునిసిపల్ కమిషనర్ కేతన గార్గ్ ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# గృహాలలో చెత్తను రోడ్లపై వేస్తే చర్యలు తప్పవు

- జగ్గంపేట ఎంపీడీవో చంద్రశేఖర్...




**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** జగ్గంపేట మండలంలోని ప్రజలంతా వారి యొక్క గృహాలలో వినియోగించిన చెత్తను రోడ్లపై వేయరాదని జగ్గంపేట ఎంపీడీవో చంద్రశేఖర్ కోరారు. శనివారం జగ్గంపేటలోని పలు వీధులలో గృహాల వద్ద, షాపుల వద్ద వినియోగించి చెత్తను రోడ్లపై వెయ్యడంతో ఆ యొక్క చెత్తను చెత్త వేసిన వారితోనే తొలగించే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ మీయొక్క గృహాలలో, షాపులలోను వినియోగించిన చెత్త చెత్తరాలను రోడ్లపై వేయకుండా వాటిని గ్రీన్ అంబాసిడర్ వచ్చేవరకు డస్ట్ బిన్లలో ఉంచాలన్నారు. చెత్తను సేకరించే పంచాయతీ ట్రాక్టర్లు వచ్చినప్పుడు వాటిలో మాత్రమే మీ యొక్క డస్ట్ బిన్లలో నిలవ ఉంచిన చెత్తను వేయాలన్నారు. రోడ్లపై ఎక్కడపడితే అక్కడ చెత్తను వేస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట తాసిల్దార్ జెవిఆర్ రమేష్, జగ్గంపేట ఈవోపీఆర్డి భాస్కరరావు, పంచాయతీ కార్యదర్శి శివా, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

- మాజీ ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు, ముద్రగడ గిరిబాబు



**కిర్లంపూడి, మేజర్ న్యూస్ :** కిర్లంపూడి గ్రామంలో పెంటకోట నాగబాబు సత్యవేణి దంపతులు ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఏడవ కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు, ప్రత్తిపాడు నియోజకవర్గ వైసీపీ కో ఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు పాల్గొన్నారు. మాజీ ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు, ముద్రగడ గిరి బాబు మాట్లాడుతూ శ్రీ కళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆశీస్సులుతో ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖ సంతోషాలతో ఉండాలని అన్నారు. ఆలయ కమిటీ సభ్యులు జ్యోతుల చంటిబాబును, ముద్ర గడగిరి బాబును కండువా వేసి వారిచే ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఆలయ కమిటీ ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని జ్యోతుల చంటిబాబు, ముద్రగడ గిరిబాబు ప్రారంభించారు.

# ప్రతీరోజూ కొంత సమయంతో స్వచ్ఛ్ ఆంధ్రప్రదేశ్ సాధ్యం

- మున్సిపల్ చైర్ పర్సన్ భావన రత్నకుమారి




**కొవ్వూరు,మేజర్‌న్యూస్ :** పరిసరాల పరిశుభ్రతగా ఉంచడంలో ప్రతిరోజు కొంత సమయం కేటాయించడం ద్వారా స్వచ్ఛ్ ఆంధ్ర ప్రదేశ్ గా చేయగలమని కొవ్వూరు మున్సిపల్ చైర్ పర్సన్ భావన రత్నకుమారి అన్నారు. శనివారం కొవ్వూరు పట్టణంలోని పురవీధుల గుండా స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ టీ.నాగేంద్ర కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ భావన రత్నకుమారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని ప్లాస్టిక్ వినియోగించడం వలన పిల్లలనుండి పెద్దల వరకు అనారోగ్యం బారిన పడుతున్నారన్నారు. ముఖ్యంగా కొవ్వూరు ప్రజలందరూ ప్లాస్టిక్ వాడకం తగ్గించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కొవ్వూరు మున్సిపల్ కమిషనర్ టి.నాగేంద్ర కుమార్. ఆర్టీసీ డిపో మేనేజర్ వైవివిఎన్ కుమార్ మరియు నారాయణ స్కూల్ విద్యార్థిని,విద్యార్థులు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ వినియోగానికి దూరంగా ఉండాలి

- స్వచ్ఛ ఆంధ్ర ప్రోగ్రాంలో వీసీ ప్రసన్నశ్రీ



**రాజానగరం, మేజర్ న్యూస్ :** పర్యావరణానికి విఘాతంగా మారిని ప్లాస్టిక్ వినియోగానికి దూరంగా ఉంటూ, పర్యావరణహితమైన వాటిని ఉపయోగించుకోవాలని వీసీ ఆచార్య ఎస్.ప్రసన్నశ్రీ అన్నారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో నిర్వహించిన స్వచ్ఛ ఆంధ్ర ప్రోగ్రామ్ లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని, క్యాంపస్ ను శుభ్రపరచి ప్రోగ్రామ్ ను విజయవంతం చేశారు. యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ కామర్స్, సైన్స్ అండ్ టెక్నాలజీ, ఇంజనీరింగ్, ఎడ్యుకేషన్ కళాశాలల విద్యార్థులు, అధ్యాపకులు విశ్వవిద్యాలయ ప్రాంగణంలో స్వచ్ఛ ఆంధ్ర ప్రోగ్రాంలో భాగంగా పరిసరాలను పరిశుభ్ర పరిచారు. కేంద్రపరిపాలన భవనం, కేంద్ర గ్రంథాలయం ఎదురుగా, కన్వెన్షన్ సెంటర్, సైన్స్ కాలేజ్ పరిసరాల్లో విద్యార్థులు ప్లాస్టిక్ వ్యర్థాలను, చెత్తను ఏరివేసి పరిశు భ్రపరిచారు. యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ విద్యార్థులు నిర్వహించిన ప్లాస్టిక్ వ్యతిరేక ర్యాలీలో వీసీ ఆచార్య ఎస్.ప్రసన్నశ్రీ హాజరై ర్యాలీని ప్రారంభించారు.

ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, క్యాంపస్‌లోని ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరిస్తూ స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్‌కు పాటుపడాలని అన్నారు. ఒకసారి ఉపయోగించి పడేసే ప్లాస్టిక్ కవర్స్, ఇతర వస్తువుల వినియోగాన్ని తగ్గించాలని చెప్పారు. విద్యార్థులు క్యాంపస్ పరిసరాలతో పాటు హాస్టల్స్ ను, ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని తెలియజేశారు. రేపటి సమాజానికి మంచి వాతావరణాన్ని అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని గుర్తు చేశారు.

# పది పరీక్షలకు సర్వం సిద్ధం

- ఎంఈఓ అబ్బాయి



**ఏలేశ్వరం,మేజర్‌న్యూస్ :** సోమవారం జరగనున్న పదో తరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్త కుండా తగిన ఏర్పాట్లు చేసినట్లు ఏలేశ్వరం మండలం విద్యాశాఖ అధికారి బూసరి అబ్బాయి వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని తరుపరిశులకు వెయ్యి మందికి పైగా విద్యార్థులు హాజరు కానున్నరన్నారు. ప్రశాం తమైన వాతావరణంలో 10వ తరగతి పరీక్షలు రాసే విద్యార్థులకు అన్ని సౌకర్యాలు సమకూర్చినట్లు చెప్పారు. దీనిలో భాగంగా ఏలేశ్వరంలో ఐదు సెంటర్లను ఏర్పాటు చేశామన్నారు. ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, భాష్యం స్కూలు, శ్రీవిద్య టాలెంట్ స్కూల్, లింగంపర్తి జిల్లా పరిషత్ హై స్కూలు వంటి ప్రాంగణాలలో పరిష సెంటర్లను ఏర్పాటు చేశామన్నారు. విద్యార్థులకు గాలి వెలుతురు సక్రమంగా ఉండేలా క్లాస్ రూముల్లో ప్రశాంతంగా పరీక్ష వ్రాసే సౌకర్యం కల్పించమ న్నారు. పరిశు ద్ధమైన తాగునీరు ఏర్పాటు చేశామన్నారు.

# జెఎన్టీయుకెలో జాతీయస్థాయి సింపోజియం టెక్‌ఫెస్ట్







**– రెండురోజులపాటు నిర్వహణ**

**కాకినాడ, మేజర్ న్యూస్ :** జెఎన్‌టియుకె ప్రాంగణంలో యుసిఇకెలోని ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ (ఈఈఈ), మెకానికల్ ఇంజనీరింగ్ (ఎంఈ), ఎలక్ట్రానిక్స్ & కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ (ఈసిఈ), కంప్యూటర్ సైన్స్ & ఇంజనీరింగ్ (సిఎస్ఈ), పెట్రోలియం ఇంజనీరింగ్ & కెమికల్ ఇంజనీరింగ్ (పిఇ&సిఈ) విభాగాల వారు జాతీయస్థాయి సింపోజియం టెక్‌ఫెస్ట్‌ను రెండు రోజుల పాటు నిర్వహించ నున్నారు. ఈఈఈ విభాగం ఫెస్ట్‌ను ఎన్‌కర్సో-2కె25, మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం ఫెస్ట్‌ను టార్క్-2కె25, ఈసిఈ విభాగం ఫెస్ట్‌ను ఎస్పార్క్-2కె25, సిఎస్ఈ ఫెస్ట్‌ను జైగెస్ట్-2కె25, పిఈ&సిఈ ఫెస్ట్‌ను ఎస్‌పిఈ ఇంధన్-2కె25గా వ్యవహరిస్తున్నారు. ప్రారంభోత్సవ కార్యక్రమం ది.15.03.2025 శనివారం ఉదయం అలూమ్ని ఆడిటోరియంలో నిర్వహించారు. యుసిఇకె ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాకినాడలోని రిలయన్స్ ఇండస్ట్రీస్ ఆయిల్ & గ్యాస్ విభాగంలోని ఇంజనీరింగ్ సర్వీసెస్ వైస్ ప్రెసిడెంట్ వి.వేణుగోపాలరాజు ముఖ్యఅతిథిగా విచ్చేయగా విశిష్ట అతిథిగా గౌరవనీయులైన ఉపకులపతి ప్రొ.సిఎస్ఆర్‌కె.ప్రసాద్ విచ్చేశారు. అతిథు లుగా రెక్టార్ ప్రొ.కెవి.రమణ, ఇన్‌ఛార్జి రిజిస్ట్రార్ ప్రొ.వి.రవీంద్రనాధ్, ఓఎస్‌డి & సివిల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి ప్రొ.డి.కోటేశ్వరరావులు వేదికనలంకరించారు. జ్యోతిప్రజ్వలన అనంతరం ఐదు విభాగాల సావనీర్లను, సిడిలను ముఖ్యఅతిథి మరియు అతిథులు విడుదల చేశారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథి వి.వేణుగోపాలరాజు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ వినూత్న ఆవిష్కరణలు, సమాజానికి ఉపయోగపడే పరిశోధనలు, స్టార్టప్‌లకు టెక్‌ఫెస్ట్‌లు మంచి వేదికగా నిలుస్తాయన్నారు. టెక్‌ఫెస్ట్‌ల ద్వారా విద్యార్థులు సాంకేతిక విజ్ఞానాన్ని మెరుగుపర్చుకుని సమాజానికి ఉపయోగపడేలా నూతన ఆవిష్కరణలకు నాంది పలకాలన్నారు. విద్యార్థులు జాతీయస్థాయి సింపోజియంలలో పాల్గొని సాంకేతిక అంశాలపై జ్ఞానసముపార్జన చేసినట్లయితే ఉన్నతస్థాయికి ఎదగవచ్చునన్నారు. ప్రస్తుత ఆధునిక సాంకేతికతపై పట్టు సాధించడం ద్వారా నూతన ఆవిష్కరణలపై దృష్టి సారించాలన్నారు. రిలయన్స్ ఇండస్ట్రీస్ కృష్ణా గోదావరి (కెజి)-డి6 బేసిన్‌లో చేపడుతున్న కార్యకలాపాలను పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. దేశం మొత్తం మీద ఇక్కడే అధిక శాతం చమురు మరియు సహజ వాయువు నిక్షేపాలను వెలికితీస్తున్నామన్నారు. కెజి-డి6 బేసిన్‌లో తమ సంస్థ ఆధ్వర్యంలో వ్యూహాత్మకంగా అభివృద్ధి చేసిన సమీకృత క్షేత్రం (ఇంటిగ్రేటెడ్ ఫీల్డ్ డెవలప్‌మెంట్ స్కీమాటిక్) వివరాలను, ఆన్‌షోర్ టెర్మినల్ యొక్క కార్యకలాపాలను వివరించారు. ఉపకులపతి ప్రొ.సిఎస్ ఆర్‌కె.ప్రసాద్ మాట్లాడుతూ నేటి ఇంజనీరింగ్ విద్యార్థులు సమాజంలో క్లిష్టమైన సమస్యల పరిష్కారం కొరకు నూతన ఆవిష్కరణలు చేపట్టాలని సూచించారు. ప్రస్తుత సాంకేతిక యుగంలో ఇండస్ట్రీ 5.0 విప్లవం నడుస్తుందని, ఇది పారిశ్రామికీకరణ యొక్క అభివృద్ధి చెందుతున్న దశ అని పేర్కొన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఆటోమేషన్, బిగ్ డేటా అనలిటిక్స్, డ్రోన్ టెక్నాలజీ, ఐఓటి, మెషిన్ లెర్నింగ్, రోబోటిక్స్, స్మార్ట్ సిస్టమ్స్ మరియు వర్చువలైజేషన్‌లకు ప్రస్తుత తరుణంలో మంచి డిమాండ్ ఉందన్నారు. విద్యార్థులు తమలోని అత్యుత్తమ ప్రతిభను ప్రదర్శించేందుకు ఇటువంటి టెక్‌ఫెస్ట్‌లు మంచి వేదికలుగా నిలుస్తాయన్నారు. సానుకూల దృక్పథంతో విద్యార్థులు ముందుకు సాగి తమ కలలను సాకారం చేసుకోవాలని కోరారు. ఫెస్ట్‌లు నూతన సాంకేతిక విషయ పరిజ్ఞానం పెంపొందించేలా రూపకల్పన చేయాలని విద్యార్థులకు సూచించారు.

అనంతరం ముఖ్యఅతిథి వి.వేణుగోపాలరాజుని అతిథులు దుశ్శాలువాతో సత్కరించి మెమెంటోను బహూకరించారు. టెక్‌ఫెస్ట్‌లో భాగంగా ఈఈఈ, మెకానికల్ ఇంజనీరింగ్, ఈసిఈ, సిఎస్ఈ, పిఇ&సిఈ విద్యార్థులకు వర్క్‌షాప్స్, ప్రాజెక్ట్‌లు, పేపర్ ప్రజంటేషన్, పోస్టర్ ప్రజంటేషన్, బ్రిడ్జ్ బిల్డింగ్, లేత్ మాస్టర్, రోబో రేస్, డిజైన్ ఫ్రీక్, చెస్ మోనార్క్, స్లైడ్ ప్లెయిన్, ప్రాజెక్ట్ ఎక్స్‌పో, కాస్టింగ్ క్రౌన్, ఇంజన్ మాంటేజ్, డ్రోన్ ప్రజంటేషన్, స్పాట్ ఈవెంట్స్, టెక్నికల్ క్విజ్‌లు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్‌లు, యుసిఇకె వైస్ ప్రిన్సిపాల్స్, విభాగాధిపతులు, అధ్యాపకులు, ఫ్యాకల్టీ కో-ఆర్డినేటర్లు, స్టూడెంట్ కో-ఆర్డినేటర్లు, యుసిఇకె మరియు అనుబంధ కళాశాలల విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించండి

- జిల్లాలో రెండు పరీక్షా కేంద్రాల ఏర్పాటు
- ఉదయం 9.30 గంటల నుంచి 12 వరకు పరీక్షల నిర్వహణ
- 9 గంటల తర్వాత ఎవరిని పరీక్షా కేంద్రాలలో అనుమతించబడదు
- జిల్లా రెవెన్యూ అధికారి బి.ఎల్.ఎన్. రాజకుమారి



**అమలాపురం, మేజర్ న్యూస్ :** ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ పరీక్షలు నిర్వహణకు పగడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి బి.ఎల్.ఎన్. రాజకుమారి అధికారులను ఆదేశించారు. శనివారం అమలాపురం కలెక్టరేట్లోని డిఆర్ఓ ఛాంబర్‌లో ఈనెల 16న జరగనున్న ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ పరీక్షల నిర్వహణపై ఆమె అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఏపీపీఎస్సీ నిర్వహిస్తున్న ఫారెస్ట్ రేంజ్ అధికారి పరీక్షలకు జిల్లాలో 330 మంది అభ్యర్థులు హాజరుకానున్నం న్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో కాట్రేనికోన మండలం చెయ్యూరు గ్రామంలోని శ్రీనివాస ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ మరియు టెక్నాలజీ, బట్లపాలెంలోని బివిసి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ కళాశాలలో ఆన్లైన్ పద్ధతిలో పరీక్షలు నిర్వహించనున్నారాన్నారు. ఫారెస్ట్ రేంజ్ అధికారి పరీక్షలు ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహిస్తారని తెలిపారు. అభ్యర్థులను ఉదయం 8 గంటల నుంచి 8.45 గంటల్లోపు పరీక్షా కేంద్రాలలోకి అనుమతిస్తారని తెలిపారు. 9 గంటల తర్వాత ఎవరిని కూడా పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించరని ఆమె స్పష్టం చేశారు. పరీక్ష మొదలైన తర్వాత పరీక్ష పూర్తయ్యే వరకు అభ్యర్థులను ఎవరని బయటకు పంపించరని స్పష్టం చేశారు. పరీక్షా కేంద్రాలలోకి ఎలక్ట్రానిక్ వస్తువులను మొబైల్ ఫోన్‌లను అనుమతించారన్నారు. పరీక్షా కేంద్రాల్లోని ఇన్విజిలేటర్లు, పోలీసులు, హెల్త్ అసిస్టెంట్ల వద్ద కూడా మొబైల్ ఉండరాదన్నారు. ముమ్మిడివరం డిప్యూటీ తహసిల్దార్ ను శ్రీనివాస ఇంజనీరింగ్ కళాశాల కు , అల్లవరం డిప్యూటీ తహసిల్దార్ ను బివిసి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ కళాశాలకు కోఆర్డినేటింగ్ ఆఫీసర్లుగా నియమించారని.. వారు పరీక్షల నిర్వహణలో పూర్తి బాధ్యత వహించాలన్నారు. జిల్లా పోలీస్ పోలీస్ సూపరిండెంట్ పరీక్షా కేంద్రాల వద్ద పోలీసులు బందోబస్తు నిర్వహించేలా చర్యలు చేపట్టాలని.. పరీక్షా కేంద్రాల సమీపంలోని జిరాక్స్ షాపులను మూసి వేసేలా చర్యలు చేపట్టాలన్నారు. అమలాపురం మున్సిపల్ కమిషనర్, జిల్లా పంచాయతీ అధికారి సంబంధిత పరీక్షా కేంద్రాలలో పారిశుద్ధ్యం నిర్వహించడంతోపాటు అభ్యర్థులకు త్రాగునీరు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలన్నారు. ఏపీ ఈపీడీసీఎల్ అధికారులు పరీక్షా కేంద్రాలలో నిరంతర విద్యుత్ సరఫరా అయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. అమలాపురం రెవిన్యూ డివిజన్ అధికారి పరీక్షా కేంద్రాల పరిధిలో 144 సెక్షన్ అమలు చేయాలన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద మెడికల్ క్యాంపులు నిర్వహించాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారిని ఆదేశించారు. పరీక్షా కేంద్రాలకు అభ్యర్థులు చేరుకునేలా సంబంధిత మార్గాలలో బస్సులు చెప్పాలని ఆర్టీసీ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్వో దుర్గారావు దొర, అమలాపురం మున్సిపల్ కమిషనర్ రాజు, ఏపీపీఎస్సీ అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ టి.నందగోపాల్, ముమ్మిడివరం డిప్యూటీ తహసిల్దార్ బి.గోపాలకృష్ణ, అల్లవరం డిప్యూటీ తాసిల్దార్ ఏ.సుబ్రహ్మణ్యేశ్వరరావు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## శక్తి యాప్ ద్వారా మహిళలకు రక్షణ



**రంపచోడవరం,మేజర్‌న్యూస్ :** ఆపద నుండి కాపాడుకోవడానికి మహిళలు శక్తి యాప్ ద్వారా రక్షణ పొందవచ్చునని రంపచో డవరం ఎస్ఐ వెంకటరావు విజ్ఞప్తి చేశారు. అల్లూరి సీతారామ రాజు జిల్లా ఎస్పీ అమిత్ బర్దార్ ఆదేశాలు మేరకు రంపచో డవరం సబ్ డివిజన్ డిఎస్పీ జి సాయి ప్రశాంత్, రంపచోడవరం సర్కిల్ ఇన్స్పెక్టర్ రవికుమార్ ఆధ్వర్యంలో శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భం గా రంపచోడవరం సబ్ ఇన్స్పెక్టర్ వి.వెంకట్రావు, పోలీసు స్టేషన్ సిబ్బంది మహిళా పోలీస్‌లతో కలిసి రంపచోడవరం సబ్ డివిజన్లో శక్తి టీంతో పాటు వారి కొరకు వాహనం ఏర్పాటు చేసారు. మహిళలుతో శక్తి యాప్ ను డౌన్లోడ్ చేయించి, వాటి వినియోగము గురించి ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. ఆపదలో ఉన్న మహిళలు యాప్ సహాయంతో పోలీసులు ద్వారా రక్షణ పొందవచ్చునని ఎస్ఐ వెంకటరావు సూచించారు.

## ఏజెన్సీ గ్రామాల్లో సమస్యలు పరిష్కరించాలి

**– జడ్పీ సమావేశంలో జడ్పీటీసి పండా వెంకటలక్ష్మి**



**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** ఏజెన్సీ గ్రామాల్లో సమస్యలు పరిష్కరించాలని రంపచోడవరం జెడ్పీటీసీ పండా వెంకటలక్ష్మి విజ్ఞప్తి చేశారు. శనివారం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కాకినా డలో జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశంలో జడ్పీటీసి వెంకటలక్ష్మి మాట్లాడారు. ఈ సందర్భంగా రంపచోడవరం మండలంలో పలు సమస్యలపై జడ్పిటిసి పండా వెంకటలక్ష్మి మాట్లాడారు. ముఖ్యంగా మండలంలో తాటాకు పూరి గుడిసెలో రన్ అవుతున్న స్కూల్స్ ఆరు ఉన్నాయని వివరించారు. నాడు నేడు గ్రాంట్‌లో ఒక్కొక్క స్కూల్‌కి 40 లక్షల రూపాయలు గతం లో జగనన్న ప్రభుత్వం మంజూరు చేయడం జరిగిందని, ఆరు స్కూళ్ళు నిర్మాణంలో ఉన్నాయని, కొత్త నిధులు మంజూరు చేస్తే స్కూల్ భవనాలు నిర్మాణం పూర్తి కాగలవన్నారు. కానీ కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం కావస్తున్నా ఎటువంటి నిధులు మంజూరు చేయకపోవడం దారుణమని జడ్పీటీసీ వెంకటలక్ష్మి విమర్శించారు. అలాగే వెలుగు డ్వాక్రా సంఘాలకు రుణాలు ఇ చ్చి అధిక వడ్డీలు వసూలు చేస్తున్నారని చెప్పడం జరిగిందన్నారు.

## ఆర్డీఓ కార్యాలయంలో స్వచ్ఛత దివాస్ - స్వచ్ఛ ఆంధ్ర

**– పాల్గొన్న ఆర్డీఓ శ్రీరమణి**



**పెద్దాపురంరూరల్, మేజర్ న్యూస్ :** పెద్దాపురం ఆర్డీఓ కార్యాల యంలో స్వచ్ఛత దివాస్ - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ఆర్డీఓ కె.శ్రీ రమణి ఆధ్వర్యంలో శనివారం జరి గింది. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ, కార్యాలయ సిబ్బంది ప్రతిజ్ఞ చేశారు, అనంరతం ఆర్డీఓ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆర్డీఓ శ్రీరమణి మాట్లాడు తూ స్వచ్ఛత దివాస్ - స్వచ్ఛ ఆంధ్ర ఉద్యమంలో ప్రతీ ఒక్కరూ పాల్గొని, మొక్కలు నాటి, పర్యావరణం పరిరక్షించాలని, ప్లాస్టిక్ వినియోగించడం మానివేయాలని, కాగితపు / గుడ్డ సంచులను వాడి పర్యావరణం కాపాడుకోవాలని, ప్లాస్టిక్ వాడకం మానివేసి, ప్రకృతి సంపదను పెంచుకుందామని, ప్లాస్టిక్ కాలుష్యం నివారణకు భాగస్వాములు అవ్వాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ కార్యాలయ డిటిలు ఎం.వి.భానుకుమార్, విజయకుమారి, సిబ్బంది నారాయణ, ఆనంద్, ప్రకాష్, రాధ, తదితరులు పాల్గొన్నారు. దీనిలో భాగంగా తహశీల్దార్ సిహెచ్.వెంకటలక్ష్మీ, మండలంలోని సిరివాడ గ్రామంలో స్వచ్ఛత దివాస్ స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొని ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగించడం మానివేయాలని, కాగితపు / గుడ్డ సంచులను వాడి పర్యావరణం కాపాడుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ డి.అన్నపూర్ణ, పంచాయతీ సిబ్బంది, వి.ఆర్వో, తదితరులు పాల్గొన్నారు.

# రానున్న గోదావరి పుష్కరాల నేపధ్యంలో తక్కువ నీటి వినియోగం

### –దుర్గంధం లేని టాయిలెట్స్ ఏర్పాటుపై సమావేశ:



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** రానున్న గోదావరి పుష్కరాలని దృష్టిలో ఉంచుకుని తక్కువ నీటి వినియోగం – దుర్గంధం లేని టాయిలెట్స్ ఏర్పాటు పై మరోసారి ప్రొఫెషనల్ టీం తో శనివారం జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి, పార్లమెంటు సభ్యులు దగ్గుబాటి పురంధేశ్వరి, మునిసిపల్ కమిషనర్ కేతన గార్గ్ లు సమావేశం నిర్వహించారు. స్థానిక నగరపాలక సంస్థ కార్యాలయంలో శనివారం సాయంత్రం మేసర్స్ రోసారి ప్రొఫెషనల్ తో "వాటర్ లెస్ – ఒడోర్ లెస్ " ప్రాజెక్ట్ పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా హేమంత్, సత్యనారాయణ వివరించారు. ఈ సందర్భంగా పార్లమెంట్ సభ్యురాలు దగ్గుబాటి పురందేశ్వరి మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోడీ స్వచ్ఛభారత్ స్వచ్ఛ అవాస్ కార్యక్రమం కింద విజన్ 2047 దిశగా అడుగులు వేయడం జరుగుతోందన్నారు. ఇదే క్రమంలో రానున్న గోదావరీ పుష్కరాలను అత్యంత సమర్ధవంతంగా చేపట్టడం కోసం అందుబాటులో ఉన్న అవకాశాలు సద్వినియోగం చేసుకోవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు . జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా టాయిలెట్స్ ఏర్పాటు చేసే క్రమంలో ప్రకృతి వనరులను సంరక్షించే దిశగా తక్కువ నీటి వినియోగం –బీ, వాసన లేని టాయిలెట్స్ ఏర్పాటు చేసే ప్రాజెక్ట్ ఆలోచన రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ పరిధిలో చేపట్టడం జరుగుతుందన్నారు. ఇందుకోసం కంపెనీ ప్రతినిధులతో ప్రాజెక్ట్ని సమగ్రంగా చర్చించినట్లు తెలిపారు. మోడల్ టాయిలెట్ పనితీరు ను పరిశీలించినట్లు తెలిపారు. శానిటేషన్ నిర్వహణ వ్యవస్థ ను ఇటువంటి ప్రాజెక్ట్స్ చేపట్టడం ద్వారా సమర్ధవంతంగా సాధ్యం అవుతుందని తెలిపారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ స్వభావ రీత్యా రూపొందించిన అంశాలని అంశాల వారీగా వివరించారు. నేటి పర్యావరణ సవాళ్లను ఎదుర్కొనేందుకు రూపొందించబడిన వినూత్న పరిష్కారాల ద్వారా నీటి వినియోగాన్ని తగ్గించడం ద్వారా ప్రకృతి వనరుల సుస్థిరతను కాపాడడానికి ఈ ప్రాజెక్ట్ రూపొందించడం జరిగిందన్నారు. అందుకు సంబంధించి తాము ప్రతిపాదించిన అంశాలకి కట్టుబడి ఉంటామని స్పష్టం చేశారు. ఆ దిశలో కొన్ని కీలకమైన అంశాలని సమావేశం దృష్టికి తీసుకు రావడం జరిగింది. ప్రకృతి వనరుల సంరక్షణ : వాసన లేని మరియు నీరు లేని మూత్ర విసర్జన పరికరం యొక్క పరిశుభ్రతను పెంచడమే కాకుండా నీటి వినియోగాన్ని గణనీయంగా తగ్గించడం తో పాటు గా స్థిరమైన పారిశుద్ధ్య నిర్వహణా సామర్థ్యం పెంచడం ఈ ప్రాజెక్ట్ లో ప్రధాన అంశం అని మునిసిపల్ కమిషనర్ కేతన గార్గ్ ఎంపీకి వివరించారు. ఇటువంటి వినూత్న ప్రతిపాదనలు ద్వారా నదులు, చెరువులు మరియు స్విమ్మింగ్ పూల్స్ వంటి నీటి వనరులను పునరుద్ధరించడానికి మరియు శుద్ధి చేయడానికి, ఆరోగ్యకరమైన పర్యావరణ వ్యవస్థలను మరియు పరిశుభ్రమైన వాతావరణాలను ప్రోత్సహించడానికి అనువైన ప్రతిపాదన అని పేర్కొన్నారు . స్థిరమైన ప్రత్యామ్నాయాన్ని మరియు సంప్రదాయ ఇంధన వనరులపై ఆధారపడటాన్ని తగ్గిస్తుందని పేర్కొన్నారు. వాణిజ్య మరియు పర్యావరణ సాధ్యతను నిర్ధారించేటప్పుడు సమర్ధవంతమైన సౌకర్యాల నిర్వహణ విషయంలో ఈ ప్రాజెక్ట్ సమర్ధవంత మైన పనితీరు నిదర్శనం అని కంపెనీ ప్రతినిధులు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఎమ్ సి ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు

# సబ్ ట్రెజరీ కార్యాలయంలో పర్యావరణం పరిరక్షించాలని ప్రతిజ్ఞ





**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** పెద్దాపురం సబ్ ట్రెజరీ కార్యాలయంలో శనివారం రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు స్వచ్ఛత దివాస్ – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ఎటిఓ కాళీ కృష్ణ ఆధ్వర్యంలో జరిగింది.

దీనిలో భాగంగా ఎటిఓ మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ పర్యావరణం పరిరక్షించాలని, అలాగే మొక్కలు నాటి పచ్చదనం కాపాడుకోవాలని, ప్లాస్టిక్ వాడకం మానివేయాలని, పిలుపునిచ్చారు. అనంతరం కార్యాలయ సిబ్బందితోప్రతిజ్ఞ చేయించారు. ఎటిఓ తెలుపుతూ సబ్ ట్రెజరీ కార్యాలయ పరిసరాలలో నేరేడు, మామిడి, జామ, కొబ్బరి, మొక్కలు నాటినట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది ఎస్టిఓ ఎం.డి.నజీర్ బేగం, డి.ప్రమోద్ కుమార్, జి.వీరబాబు, బి.అభిషేక్, వెంకటలక్ష్మి, సిహెచ్.రూపావాణి, వి.శశీకుమార్, నవీన్, తదితరులు పాల్గొన్నారు. దీనిలో భాగంగా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో సబ్ రిజిస్ట్రార్ పి.విజయలక్ష్మి ఆధ్వర్యంలో స్వచ్ఛత దివాస్ – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా కార్యాలయ సిబ్బందిచే ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. అనంతరం విజయలక్ష్మి మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ పర్యావరణం పరిరక్షించాలని, మొక్కలు నాటి పర్యావరణం కాపాడుకోవాలని ప్లాస్టిక్ వాడకం మానివేయాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ మధులత, జూనియర్ అసిస్టెంట్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# వినియోగదారుల చట్టాలపై ప్రతీ ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి

### – ఇన్చార్జి డిఎస్వో ఎమ్ నాగాంజనేయులు




**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** వినియోగదారుల హక్కులపై ప్రతీ ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని జిల్లా పౌర సరఫరాల అధికారి (ఎఫ్ఏసి) ఎం. నాగాంజనేయులు పేర్కొన్నారు. శనివారం ఉదయం జిల్లా కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో " ప్రపంచ వినియోగదారుల దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా నాగంజనేయులు మాట్లాడుతూ వినియోగదారులు చట్టాల పై అవగాహన కలిగి , వస్తు నాణ్యత, ప్రమాణాలు పై ప్రశ్నించే తత్త్వం అలవాటు చేసుకోవాలని సూచించారు. జిల్లాలో పాఠశాలలు, కాలేజీలు, రైతు బజార్లు తదితర ప్రదేశాలలో వినియోగదారుల హక్కుల పై వినియోగదారుల సంఘాల ద్వారా అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. అన్ని ప్రభుత్వ పాఠశాలలలో కన్స్యూమర్ క్లబ్ లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రతీఒక్కరు చైతన్యం కలిగి మోసాలను అరికట్టేందుకు వినియోగదారుల కమీషన్‌లలో ఫిర్యాదు చేసి న్యాయం పొందాలన్నారు. వినియోగదారుల సమస్యలను పరిష్కరించేందుకు అధికారులు, జిల్లా యంత్రాంగం, వినియోగదారుల ఫోరం సిద్ధంగా ఉన్నారన్నారు. జిల్లా వినియోగదారుల రక్షణ మండలి సభ్యుడు గొట్టిముక్కల అనంతరావు అధ్యక్షత వహించి మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ మరియు జాయింట్ కలెక్టర్ వారు వినియోగదారుల సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించడం అభినందనీయ మన్నారు. వినియోగదారులు హక్కులతోపాటు , బాధ్యతలు కూడా తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో లీగల్ మెట్రోలాజి అసిస్టెంట్ కంట్రోలర్ కె. శామ్యూల్ రాజు, జిల్లా ఫుడ్ ఇన్స్పెక్టర్ వి. రుక్కయ్య, జిల్లా విద్యా శాఖ అడిషనల్ డైరెక్టర్ వి. వెంకట రాజు , నిడదవోలు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి. రుద్ర, వైద్య శాఖ డెమో ఎన్. సత్యకుమార్, ఏపిఎస్ఆర్టిసి అసిస్టెంట్ మేనేజర్ ఎం. అజయ్ బాబు, ఆర్ట్స్ కళాశాల అధ్యాపకులు పవన్, విద్యాశాఖ టీవోటీలు కే. స్వామినాధన్, డి. హరిబాబు మాట్లాడారు. ట్రైనింగ్ కళాశాల విద్యార్థి కే. దేవేందర్, ఆర్ట్స్ కళాశాల విద్యార్థినులు ఎం. శ్రావణి, పి. నీరజ అంశం పై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాలల టీచర్లు, వినియోగదారుల సంఘాల ప్రతినిధులు, విజిలెన్సు కమిటీ సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# జెఎన్టీయుకెలో 'స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర'





కాకినాడ, మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రతీ నెలా 3వ శనివారం నిర్వహిస్తున్న 'స్వర్ణ ఆంధ్ర–స్వచ్ఛ ఆంధ్ర' కార్యక్రమాన్ని జెఎన్టియుకె ఇండోర్ స్టేడియంలో శనివారం ఉదయం జెఎన్టియుకె ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎన్ఎస్ఎస్ కో–ఆర్డినేటర్ డా.జి.శ్యామ్‌కుమార్ విచ్చేసి పరిసరాలను శు భ్రపరిచారు. ఈ సందర్భంగా డా.జి.శ్యామ్‌కుమార్ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు మరియు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతీ నెలా మూడవ శనివారం నాడు వివిధ విభాగాల భాగస్వామ్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్‌ను నిరోధించాలని, వీటికి ప్రత్యామ్నాయంగా కాగితపు సంచులను వినియోగించాలన్నారు. స్వర్ణ ఆంధ్ర–స్వచ్ఛ ఆంధ్ర ఉద్యమంలో భాగస్వాములవడం ద్వారా పర్యావరణాన్ని పరిరక్షించడంలో మన వంతు పాత్ర పోషించినట్లవుతుందన్నారు. ప్లాస్టిక్ సంచుల వినియోగాన్ని తగ్గించడం ద్వారా ప్రజల ఆరోగ్యాన్ని కాపాడడంతో పాటు ప్రకృతి సంపదను, పర్యావరణాన్ని పరిరక్షించు కోవచ్చునన్నారు. స్వచ్ఛ ఆంధ్ర–స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా 20 సంచుల సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్‌ను సేకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బోధన మరియు బోధనేతర సిబ్బంది, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, క్రీడాకారులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఉన్నతి రుణాల చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే సత్యానందరావు



**రావులపాలెం, మేజర్ న్యూస్ :** ప్రధాన మంత్రి అనుసుచిత్ జాతి అభ్యుదయ యోజన పథకం లబ్ధిదారులకు కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు చెక్కులను మరియు స్వయం సహాయక సంఘాల మహిళా వ్యాపార వేత్తలకు చెక్కుల పంపిణీ చేశారు. రావులపాలెం కొత్తకాలనీలో మండల మహిళా సమాఖ్య కార్యాలయం వద్ద జరిగిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. రాష్ట్ర తెలుగురైతు ప్రధాన కార్యదర్శి ఆకుల రామకృష్ణ తదితరులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ నాడు ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ప్రారంభించిన డ్వాక్రా గ్రూపులు నేడు విశిష్ట ఫలితాలను ఇవ్వడంతో పాటు మహిళల ఆర్థిక స్థితిగతులను మెరుగు పర్చేందుకు దోహదపడిందని తెలిపారు. పది కోట్ల రూపాయల రుణాలు మండలంలో మహిళలు పొందబోతున్నారని చెప్పారు. మహిళలను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్ది, మహిళలను అన్ని రంగాల్లో భాగస్వాములను చేసేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే సత్యానందరావు పేర్కొన్నారు.

# ఏలేశ్వరం మున్సిపాలిటీ సర్వసభ్య సమావేశం..



**ఏలేశ్వరం, మేజర్ న్యూస్ :** నగర పంచాయతీ సర్వసభ్య సమావేశం చైర్ పర్సన్ అలమండ సత్యవతి చలమయ్య అధ్యక్షతన శనివారం జరిగింది. ఎం సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కౌన్సిల్ సమావేశంలో నగర అభివృద్ధి, సామాజిక అవసరాలపై కౌన్సిల్ సభ్యులు సమక్షంలో పలు తీర్మానాలు చేశారు. ఈ సందర్భంగా చైర్పర్సన్ అలమండ సత్యవతి చలమయ్య మాట్లాడుతూ రానున్న వేషం దృష్టిలో ఉంచుకుని నగరంలో 22 వార్డుల్లో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా తగిన చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. అలాగే వీధిలైట్లు పారిశుధ్యం అంటే నిరంతర పనులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిల్ సభ్యుల తోపాటు కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 2025-26 ఆర్థిక సంవత్సరానికి

# 70 లక్షలు మిగులుతో రూ.1014 కోట్ల బడ్జెట్





**– జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం ఆమోదం**

**కాకినాడ, మేజర్ న్యూస్ :** 2025–26 ఆర్థిక సంవత్సరానికి 70 లక్షలు మిగులుతో రూ.1014 కోట్ల బడ్జెట్ ను తూర్పుగోదావరి జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం ఆమోదించింది.

తూర్పుగోదావరి జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య బడ్జెట్ సమావేశం శనివారం ఉదయం జడ్పీ సమావేశ హాలులో జడ్పీ ఛైర్మన్ విప్పర్తి వేణు గోపాలరావు అధ్యక్షతన జరిగింది. సమావేశంలో కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి, తూర్పుగోదావరి జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.చినరాముడు, రంపచోడవరం ఐటిడిఏ ప్రోజెక్ట్ ఆఫీసర్ కట్టా సింహాచలం, డా.బిఆర్ అంబేత్కర్–కోనసీమ జిల్లా డిఆర్ఓ బి.ఎల్.ఎస్. రాజకుమారి ఆయా జిల్లాల నుండి పాల్గొన్నారు. సమావేశాన్ని జిల్లా పరిషత్ ఛైర్మన్ వేణుగోపాలరావు ప్రారంభించగా, తొలుత ఇటీవల దివగంతులైన కాత్రేనికోన యంపిపి పాలెపు లక్ష్మి మృతికి సంతాపం ప్రకటిస్తూ సభ్యులు అందరూ రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం 2024–25 సంవత్సరానికి సవరించిన బడ్జెట్, 2025–26 ఆర్థిక సంవత్సరానికి ప్రతిపాదిత అంచనా బడ్జెట్ ముసాయిదాను జడ్పీ పరిపాలనాధికారి చదివి సభ్యులకు వివరించారు. తదుపరి బడ్జెట్ లో పొందుపరిచిన ప్రతిపాదనలపై సమావేశం చర్చించి 2024–25 సంవత్సరానికి సవరించిన ఆదాయం 846.60 కోట్లు, సవరించిన వ్యయం 845.95 కోట్లుతో 65 లక్షల మిగులుతో రివైజ్డ్ బడ్జెట్ ను ఆమోదించారు. అలాగే రానున్న 2025–26 ఆర్థిక సంవత్సరానికి అన్ని పద్దులు కలుపుకుని మొత్తం 1013.80 కోట్లు ఆదాయ అంచనాతోను, అన్ని పద్దుల క్రింద మొత్తం వ్యయం 1013.10 కోట్ల అంచనాతోను వెరసి 70 లక్షలు మిగులు బడ్జెట్ ను సర్వ సభ్య సమావేశం ఏకగ్రీవంగా ఆమోదించింది. జిల్లా పరిషత్ ఆదాయంలో అంశాల వారిగా సాధారణ నిధులు 28 కోట్లు, ప్రభుత్వం నుండి కేటాయించే శాలరీ గ్రాంటులు 10.48 కోట్లు, నిర్దిష్ట ప్రయోజన గ్రాంట్లు 46.09 కోట్లు, డ్వామా, గ్రామీణ నీటి సరఫరా, ఇతర శాఖల ద్వారా వచ్చే గ్రాంట్లు 922.39 కోట్లుగా ఉన్నాయి. జడ్పీ సాధారణ నిధుల నుండి షెడ్యూల్ కులాల సంక్షేమానికి 15 శాతంగా 2.97 కోట్లు, షెడ్యూల్ తెగల సంక్షేమానికి 6 శాతంగా 1.19 కోట్లు, మహిళా శిశు సంక్షేమానికి 15 శాతంగా 2.97 కోట్లు, అభివృద్ధి పనులకు 23 శాతంగా 4.55 కోట్లు, విద్య, ఆరోగ్యం, వ్యవసాయం, పశుసంవర్ధన, సాంఘిక సంక్షేమం తదితర సెక్టార్లకు 10 శాతంగా 1.98 కోట్లు, కార్యాలయ నిర్వహణ వ్యయం కొరకు 15 శాతంగా 2.97 కోట్లు కేటాయింపులను సర్వసభ్య సమావేశం ఆమోదించింది. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ఆస్తులను పరిరక్షిస్తూ, ఆదాయ వనరులను మరింత పెంచాలని సభ్యులు కోరారు. అనంతరం జరిగిన అజెండా చర్చలో జడ్పీ సర్వసభ్య సమావేశాలకు తూర్పుగోదావరి, డా.బిఆర్ఏ–కోనసీమ జిల్లాల కలెక్టర్లు హాజరు కాకపోవడంపట్ల ఎంఎల్సీ తోట త్రిమూర్తులు, మండపేట ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావుతో పాటు ఆ జిల్లాల జడ్పీటిసి సభ్యులు తీవ్రఅసంతృప్తి వ్యక్తం చేసారు. అలాగే మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పనులద్వారా సమకూరిన మెటీరియల్ కాంపోనెంట్ నిధులను, గ్రామపంచాయితీలు, మండల, జిల్లా పరిషత్‌లతీర్మానాలతో ప్రమేయంలేకుండా కలెక్టర్లుతమ ప్రాధాన్యత ప్రకారం కేటాయించడం పట్ల సభ్యులు అభ్యంతరం తెలుపుతూ, ఈ అంశాన్ని రాష్ట్ర ప్రభుత్వానికి నివేదించాలని జడ్పీ ఛైర్మన్ ను సభ్యులు కోరారు. జాతీయ అంధత్వనివారణ కార్యక్రమాలను జిల్లాలో విస్తృతంగా నిర్వహించాలని, ఆరోగ్యంపై వయ్యాన్ని తగ్గించేందుకు ఏర్పాటు చేసిన జనరిక్ మందుల షాపులపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఎమ్మెల్సీ కుడుపూడి సూర్యనారాయణ కోరగా, కారుణ్య నియామకాలను వేగవంతం చేయాలని, ఉద్యోగులకు జిపిఎఫ్ స్లిప్పులు జారీ చేయాలని ఎమ్మెల్సీ ఇళ్లవెంకటేశ్వరావు కోరారు. గిరిజన ప్రాంత ప్రజల సమస్యలపై చర్చ, పరిష్కారానికి ఐటిడిఏ జనరల్ బాడీ సమావేశాలను క్రమం తప్పకుండా నిర్వహించాలని ఎమ్మెల్సీ అనంత ఉదయ భాస్కర్ తో పాటు, ఎఎస్ఆర్ జిల్లా పరిధి జడ్పీటీసి సభ్యులు కోరగా, ఐటిడిఏ పిఓ కట్టా సింహాచలం స్పందిస్తూ ఏప్రియల్ చివరి లేదా మే తొలి వారంలో తదుపరు సమావేశాన్ని నిర్వహిస్తామని తెలియజేశారు. అలాగే గిరిజన ప్రాంత సమస్యలపై సభ్యులు ప్రస్తావించినఅంశాలకు ఆయన వివరణలు ఇచ్చిసమస్యలన్నిటినీ సత్వరంపరిష్కరిస్తామని తెలియజేశారు. అలాగే తమ జిల్లాలకు సంబంధించి సభ్యులు లేవనెత్తిన అంశాలపై చర్యలు చేపడతామని తూర్పుగోదావరిజిల్లా జెసి ఎస్.చినరాముడు, డా.బిఆం అంబేత్కర్–కోనసీమ జిల్లా డిఆర్ఓ రాజకుమారి సభ్యులకు తెలిజేశారు. ఫలవంతమైన చర్చలతోబడ్జెట్ సమావేశాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన సభ్యులు, అధికారులకు జిల్లా పరిషత్ ఛైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. సమావేశంలో సభ్యులు ప్రస్తావించిన ప్రజా సమస్యలపై సత్వరమైన సమగ్ర పరిష్కారాలు అందించాలని నాలుగుజిల్లాల అధికారులను ఆయన కోరారు. ఈ సమావేశంలో జడ్పీ వైస్‌ఛైర్ పర్సన్లు బుర్రా అనుబాబు, మెరుగు పద్మలత, జడ్పీ సిఈఓ వివివిఎస్ లక్ష్మణరావు, డిప్యూటీ సిఈఓ రామ్‌గోపాల్, ఏఓ యం.బుజ్జిబాబు జడ్పీటీసిలు, ఉమ్మడి తూ.గో. జిల్లాలోని 4 నూతన జిల్లాల అధికారులు పాల్గొన్నారు.

# వినియోగదారుల రక్షణ చట్టంపై ప్రజల్లో చైతన్యం రావాలి





అమలాపురం, మేజర్ న్యూస్ : వినియోగదారుల రక్షణ చట్టంపై ప్రజల్లో చైతన్యం వచ్చిప్పుడే చట్టం లక్ష్యం నెరవేరుతుందని జిల్లా పౌర సరఫరాల అధికారి అడపా ఉదయ భాస్కర్ తెలిపారు. శనివారం కలెక్టరేట్ నందు వినియోగదారుల దినోత్సవం స్టాల్స్ ప్రదర్శన, గ్యాస్ వినియోగంపై అవగాహన ప్రతిజ్ఞ సన్మాన కార్యక్రమాలతో ఘనంగా నిర్వహించారు. ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవాన్ని పురస్కరిం చుకుని మాట్లాడుతూ మనిషి సమగ్ర వికాసానికి న్యాయ పరిజ్ఞానం అవసరం అవుతుందని, సమాజంలో ప్రజలు ఉత్తమ వినియోగదారులుగా ఉండాలంటే చట్టాలను ఆయుధాలుగా ఉపయోగించుకోవాలన్నారు. ప్రతి వస్తువు కొనుగోలు సమయంలో తప్పనిసరిగా బిల్లు పొందాలని సూచించారు. మార్కెట్లో వ్యాపారులు చేసే మోసాలు గుర్తించి వాటిపై పోరాటం చేయడానికి బిల్లు ఆధారంగా ఉన్న అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎలాంటి వస్తువు అయినా సక్రమంగా లేకపోతే అలాంటి వస్తువు ఉత్పత్తి చేసిన కంపెనీపై పోరాటం చేసే హక్కు వినియోగదారుడికి ఉందన్నారు నాణ్యత లేని ఉత్పత్తులు, తప్పుడు ప్రకటనలు, అధిక ధరలు, సరైన సేవలు అందక పోవడం తదితరాల్లో పరిహారం కోసం వినియోగదారుల రక్షణ చట్టం– 2019 అమలులో ఉందన్నారు. దీనిపై ప్రతి ఒక్కరికీ అవగాహన అవసరమన్నారు. ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం 1983లో పౌరుల చర్యను సమీకరించడానికి ఉద్భవించిందన్నారు. ఈ హక్కులలో భద్రత హక్కు, ప్రాథమిక అవసరాల సంతృప్తి హక్కు, పరి హారం పొందే హక్కులు ఉన్నాయన్నారు. ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవంతో ఈ హక్కులపై అవగాహన కల్పిస్తోందన్నారు. డబ్బులు చెల్లించాక ఏదైనా వస్తువు సేవను పొందే హక్కు వినియోగదారునికి పూర్తిగా ఉంటుంది, వారిని మోసగించినా తప్పుదోవ పట్టించినా, వినియోగదారులకు అండ గా ఈ చట్టం నిలిచి వివాదాలను పరిష్కరిస్తుందన్నారు. ఈర్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల మేనేజర్ బాల సరస్వతి, తూనికలు కొలతలు కంట్రోలర్ రాజేష్, జిల్లా వ్యవసాయ అధికారి బోసు బాబు, డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

## అన్నమయ్య, గరిమెళ్ళ కీర్తనలు భక్తితత్వం కలిగిస్తాయి

– శ్రీవారి 76వ జపయజ్ఞ పారాయణ నిర్వహించిన భోగిగణపతి పీఠం



కాకినాడ, మేజర్ న్యూస్ : ఆధ్యాత్మిక కార్యకలాపాల్లో భజన–సంకీర్తన భక్తితత్వం కలిగిస్తాయని, దక్షిణా పథంలో వీటికి ఆద్యుడుగా నిలిచిన అన్నమయ్య 14వ శతాబ్దంలో తిరుమల తిరుపతి వేంకటేశ్వరస్వామి వారికి 32వేల సంకీర్తనలు సృష్టించడం వలన గరిమెళ్ళ బాలకృష్ణ ప్రసాద్ వంటి అమర గాయకుల స్వరాలు శ్రీవారి భక్తులను తరింప జేస్తున్నాయని కాకినాడ స్వయంభూ భోగి గణపతి పీఠం పేర్కొంది. శ్రీవారి 76వ జపయజ్ఞ పారాయణ సందర్భంగా కాకినాడ సూర్యారావుపేట దూసర్లపూడి వారి వీధిలోని గణపతి పీఠంలో శనివారం ఉదయం ఏడుకొండలస్వామివారికి ఏడు వారాల సప్తగిరుల దీపాలతో ప్రత్యేక పూజలు చేశారు. తాళ్ళపాక అన్నమాచార్యులు (అన్నమయ్య), గరిమెళ్ళ బాలకృష్ణ ప్రసాద్ (తితిదే ఆస్థాన గాయకుడు) పద సంకీర్తన చేస్తున్న శ్రీవారి చిత్రపటం పూజా కార్యక్రమాల్లో ప్రత్యేకంగా అలరించింది. పీఠం వ్యవస్థాపక ఉపాసకులు దూసర్లపూడి రమణరాజు మాట్లాడుతూ శ్రీవారి అనుగ్రహం పొందేందుకు అన్నమయ్య సంకీర్తనలు ఆస్వాదించడం ద్వారా భక్తితత్వాన్ని అలవర్చుకోవచ్చన్నారు. మూర్ఖత్వం లేని భక్తి తత్వం వుంటే మానవ జీవితంలో క్రమశిక్షణ అత్యుత్తమ జీవన స్థితిగతులు సాధించ గలుగుతామన్నారు. అన్నమయ్య ఆత్మగా గరిమెళ్ళకు భారత ప్రభుత్వం పద్మ విభూషణ్ కీర్తిని అంకితం చేయాలన్నారు. శ్రీవారి ఉత్సవ సమితి సభ్యులు పండ్ల రసాలతో అభిషేకించిన తీర్థాన్ని ఏడువారాల దీపారాధకులకు పసుపు కుంకుమ తాంబూలాలతో పంపిణీ చేశారు.

## ప్రజలను చైతన్య పరిచేందుకు విభూది సహోదరుల వినూత్న ప్రదర్శన



**కాకినాడ, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి కాకినాడ ఈఈ ఆదేశాల మేర రాజమహేంద్రవరం కళాకారులు విభూతి బ్రదర్స్ కళాజాత బృందం వారు కాకినాడ వలసపాకల జంక్షన్ ఆర్‌టిఓ రోడ్డులో ర్యాలీ నిర్వహించారు. అలాగే రమణయ్య పేట రైతు బజారు, శారదా దేవి గుడి, నంది బొమ్మ సెంటర్, ఆర్టిసి కాంప్లెక్స్, రైతు బజారు, పలుచోట్ల ఈ కార్యక్రమం వీధి నాటిక, మ్యాజిక్ షో, జానపద గీతాలు ప్రదర్శన చేశారు. ఒకసారి వాడి పారేసే ప్లాస్టిక్ వస్తువులను పూర్తిగా నిషేధం చేయడానికి ప్రజలు కలసికట్టుగా రావాలని, ప్రజలు సహకరించాలని, ప్లాస్టిక్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పిలుపుమేర రాష్ట్రవ్యాప్తంగా ఈ కార్యక్రమాలు చేస్తున్నట్టు వారు తెలిపారు.

## ప్లాస్టిక్ రహిత సమాజం మనందరి బాధ్యత

– ఎంపీడీవో వెంకట్ రామన్



**ఆత్రేయపురం,మేజర్‌న్యూస్ :** పచ్చదనం పరిశుభ్రత పాటిస్తూ ప్లాస్టిక్ రహిత సమాజంకోసం అందరం సమిష్టిగా కృషి చేయాలని ఎంపీడీవో వెంకట్‌రామన్ అన్నారు. శనివారంమండలపరిధిలోని బొబ్బరలంకలో జరిగిన స్వర్ణ ఆంద్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ ఏఎన్ఎం విద్యార్థులతో గ్రామ ప్రజలతో కలిసి అవగహన ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేయించారు. స్వచ్ఛభారత్‌లో భాగంగా డస్ట్ బిన్స్‌ను సర్పంచి నరాలసిటి సుబ్బలక్ష్మి ఆంజనేయులుతో కలిసి బొబ్బరలంక గ్రామస్తులకు పంపిణీ చేశారు. పలు గ్రామాల్లో సర్పంచ్‌లు, గ్రామ కార్యదర్శులు స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొన్నారు.